
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

తూర్పుగోదావరి

జిల్లా వార్తలు

శనివారం 8 మార్చి 2025 | 5



రంజాన్ వేళలు		
	ఇఫ్తార్ (శని)	సా.6.20
	సహరి (ఆది)	ఉ.4.55

జయహో మహిళ

రాజమహేంద్రవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ మనదేనని, ఆత్మ విశ్వాసంతో ఉంటూ అభివృద్ధిలోకి రావాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత పిలుపు నిచ్చారు. జయహో మహిళ అనే నినాదాలతో పింక్ బెలూన్లను గాల్లోకి వదిలారు. మహిళల భద్రత కోసం పనిచేస్తున్న హెల్ప్‌లైన్ నెంబర్లతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సమస్య వచ్చినప్పుడు స్పందించడానికి చాలా శాఖలు ఉన్నాయని వాటి పై చైతన్యం రావాలన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లు ప్రతి ఇంట్లో ఉండాలనే ఉద్దేశంతో ఓ గోడ పత్రికను రూపొందించామన్నారు.ఆ గోడ పత్రికను ప్రతి ఇంటికీ అందజేస్తామన్నారు. జిల్లాలోని అధికారులు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని చైల్డ్ ఫ్రెండ్లీ, ఉమెన్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామరు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి, డీఎస్పీ భవ్య కిషోర్ పాల్గొన్నారు.



జయహో మహిళా ర్యాలీలో ఉమ్మడి జిల్లా జడ్జి సునీత, కలెక్టర్ ప్రశాంతి తదితరులు. పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీజే, కలెక్టర్

ఇంతి..తై!

వీళ్లు నేటి మహిళలు.. మాకు మేమే సాటి.. మాకు లేదు పోటీ అంటున్నారు.. ఒకనాడు గడప దాటి బయటకు రాని మహిళను చూశాం.. మరి నేడు కష్టాలు రాని.. కన్నీళ్లు రాని.. ఏదైనా కాని..ఎదురీది రానీ.. ఓడిపోవొద్దు.. రాజీపడొద్దు.. నిద్ర నీకొద్దు.. నింగే నీ హద్దు.. గెలుపు పొందు వరకు అలుపు లేదు మనకు అంటూ ఒక్కో అడుగు వేసుకుంటూ విజయంవైపు దూసుకెళుతున్నారు.. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు.. మహిళలు మహారాణులు అంటూ కీర్తించబడుతున్నారు.. తూర్పుగోదావరి జిల్లాలోనే చూస్తే 'ఆమె'లేని రంగం ఉందా.. నడిపించని సైన్యం ఉందా.. అటు రెవెన్యూ.. ఇటూ పోలీస్.. ఎక్కడ చూసినా ఎటు చూసినా ఆమెదే పైచేయి.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అటువంటి ఆదర్శమహిళలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

6



కల్తీ..పాలు!

పెరుగు తిన్నా... పాలు తాగినా.. అనారోగ్యం పాలే..

తాగే పాలు కల్తీ.. వాడే బెల్లం కల్తీ.. తినే నెయ్యి కల్తీ.. చివరకు కూరలో వేసుకునే కారం.. పసుపూ కల్తీనే.. ఇలా ఒక్కటేంటి..ఎందెందు వెతికినా అందందే కల్తీ.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అనేక నకిలీ ఆహార పదార్థాల తయారీకి అడ్డాగా మారుతోంది.. గతంలో అనపర్తిలో నకిలీ టీపొడి వ్యవహారం సంచలనం సృష్టించగా.. ఆ తర్వాత తునిలో పశువుల ఎముకలతో తయారు చేసే కల్తీ నూనె బయటపడింది.. ఇప్పుడేమో కాకినాడలో జనం నిత్యం తాగి, తినే పాలు, పెరుగులోను భారీగా కల్తీ వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపారి ఏకంగా రసాయనాలను కలిపిస్తూ పట్టుబడ్డ వైనం అందరినీ నివ్వెరపోయేలా చేస్తోంది. అసలు బయట ఏం కొనాలో..ఏం తినాలో తెలియని పరిస్థితి దాపురించింది. ఆహార కల్తీ దందా తల్చు కుంటేనే ఒళ్లు జలదరిస్తోంది. - కాకినాడ/ఆంధ్రజ్యోతి



చిక్కదనం కోసం పాలలో కలిపేస్తున్నారిలా..



బెంజాయిక్ యాసిడ్ డబ్బా

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కల్తీ ఆహారం కలకలం రేపుతోంది. తినే ప్రతి పదార్థం లోనూ ఏదో ఒక మూల కల్తీ జాడ కనిపిస్తోంది. రోజూ ఏదోక చోట ఈ కల్తీ ఆహారపదార్థాల గుట్టు వెలుగులోకి వస్తోంది. శుక్రవారం కాకినాడ ప్రతాప్ నగర్ వినాయకుడి గుడి సమీపంలోని శ్రీ సాయి శ్రీనివాసా మిల్క్ పార్లర్‌లో కల్తీ పాల వ్యవహారం బయటపడడం సర్వత్రా కలకలం రేపుతోంది. నిత్యం జనం పాలు,పెరుగు బయటే కొనుగోలు చేస్తారు. కొందరు వ్యాపారులు స్వచ్ఛమైన ఆవుపాలు, గేదెపాలు అంటూ కల్తీ పాలను అంటగుతున్నారు. రోజుల తరబడి నిల్వ ఉండిపోయిన పాలకు వ్యాపారులు రకరకాల రసాయనాలు కలిపి జనానికి అంట గడుతున్నారు. వాస్తవానికి బెంజాయిక్ యాసిడ్‌ను పెర్ఫ్యూమ్‌లు, ఇతర సౌందర్య సాధనాలు, పండ్లు, జామ్‌లు, జెల్లీలు, ఐస్‌క్రీంలు ఎక్కువ రోజులు వాసనతోపాటు నిల్వ ఉండేందుకు వినియోగిస్తారు. అలాంటిది పాలు, పెరుగులో వినియోగించడంతో ఏస్థాయిలో కల్తీకి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర పట్టణాలు, నగరాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ స్వచ్ఛమైన పాల పేరుతో ఈ యాసిడ్‌లను యథేచ్ఛగా వినియోగించేస్తున్నారు. జనం కల్తీని పసిగట్టలేక కొనుగోలు చేస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడంతో పాల దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తాజా పాలు పేరుతో ఎక్కడికక్కడ ఈ వ్యాపారం ఉమ్మడి జిల్లాలో లక్షల్లో టర్నోవర్ జరుగుతోంది.

అడ్డూ..అదుపూ లేదంతే..

ఉమ్మడి జిల్లాలో కల్తీ ఆహారం విపరీతంగా పెరిగిపోతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కాకినాడ జిల్లా ఆహార కల్తీ నియంత్రణ అధికారులు 195 శాంపిల్స్ సేకరించారు. తూర్పుగోదావరి జిల్లాలో గడచిన ఏడాదిలో 139, కోనసీమ జిల్లాలో 110 శాంపిళ్లు సేకరించారు. ఇలా శాంపిళ్లు తీశారంటేనే ఆహార కల్తీ అనుమానం అన్నమాట. ఇలా ఎక్కడికక్కడ ఉమ్మడి జిల్లాల ఈ కల్తీ రకరకాల రూపంలో జనం ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. హోటళ్లు, రెస్టారెంట్లలోను ఇటీవల కల్తీ మరింత పెరిగిపోయింది. ఇటీవల కాకినాడలో సుబ్బయ్య హోటళ్లలోను ఈ తరహా ఘోరాలు బయటపడ్డాయి. మరో పక్క ఉమ్మడి జిల్లాలో ఫాస్ట్‌ఫుడ్ బిజినెస్ పెరిగింది. స్ప్రే డ్రైయింగ్ పౌడర్, టేస్టింగ్ సాల్ట్ విచ్చలవిడిగా వినియో గిస్తున్నారు. రకరకాల రసాయనాలను కలుపుతూ ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఆహార నియంత్రణ డివిజన్ అధికారి సుబ్బారావు ఈ దాడుల గురించి ప్రస్తావిస్తూ జనం ఆరోగ్యంతో కొందరు వ్యాపారులు ఆడుకుంటున్నారన్నారు.

- పెరిగిపోతున్న ఆహారకల్తీ
- గతేడాది 444 కేసులు నమోదు
- కాకినాడలో కల్తీ పాలు,పెరుగు
- తాజాగా ఉండేలా రసాయనాలు
- బెంజాయిక్ యాసిడ్, స్ప్రే డ్రైయింగ్ పౌడర్ మిక్సింగ్
- ఉమ్మడి జిల్లాలో పాల దుకాణాలు
- జనం అనారోగ్యం పాలు

గతంలో కల్తీ కేసులు ఇలా..

- మూడేళ్ల కిందట అనపర్తి మండలం దుప్పలపూడిలోని భారీ నకిలీ టీ పొడి రాకెట్ బట్టబయలైంది. ఎర్రమట్టి, వాషింగ్ పౌడర్, జీడి పిక్కల తొక్కలు వినియోగించి వీటిని తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు.
- మూడున్నరేళ్ల కిందట తునిలో పశు కళేబరాలు, ఎముకల నుంచి నకిలీ నూనె తయారు చేస్తున్న ముఠా పట్టుకున్నారు.
- గొల్లప్రోలులో గతేడాది ఒక షాపులో కారం పరిశీలించి సురక్షితం కాదని తేల్చి విక్రయదారులుపై కేసు నమోదు చేశారు.
- పెద్దాపురంలో ఓ కంపెనీ గోలీసోడాలు నాసిరకంగా ఉండడంతో జరిమానా వేశారు.
- ఏలేశ్వరం, తాళ్లరేవులలో బెల్లం తయారీలో సల్ఫర్ కలపడంపై కేసులు పెట్టి జేసీ కోర్టులో జరిమానాలు విధించారు.
- అన్నవరంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతగా లేకపోవడం, ఓ హోటల్‌లో చికెన్ వింగ్స్ తయారీలో ఫుడ్ కలర్ వినియోగం గుర్తించారు. తుని, తేటగుంటలలో కూడా రంగులు కలిపిన చికెన్ విక్రయించడంపై కేసులు నమోదు చేశారు.
- రౌతులపూడి మండలం, తాళ్లరేవు మండలంలో తాగునీటి కలుషితంపై వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు చేసి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు జరిమానాలు విధించారు.
- కాకినాడ రూరల్ మండలం చీడిగలోని ద్వారకా అపార్ట్‌మెంట్స్‌లో కల్తీ పాలు విక్రయించిన విక్రయదారుడికి రూ.10 వేలు జరిమానా వేశారు. కాకినాడ ప్రతాప్‌నగర్, గాంధీనగర్ వెంకటేశ్వరస్వామి గుడి ఎదు రుగా ఉన్న అన్నపూర్ణ మిల్క్స్‌పై దాడిచేసి పాలు, పెరుగులో రసాయనాలు కలుపుతున్నట్టు గుర్తించి జరిమానాలు వేశారు.
- కాకినాడలో సత్తిబాబు కోడిపలావ్‌లో ఆయిల్ కలిపిన నెయ్యి వినియోగం, రంగు కలిపిన చికెన్ పకోడి విక్రయించడంతో రూ.పది వేల జరిమానా విధించారు.

బెంజాయిక్ యాసిడ్ వాడితే..

బెంజాయిక్ యాసిడ్ వాడకూడని వస్తువుల్లో వాడడం నేరం కింద లెక్కే. కానీ అడ్డగోలుగా జరిగిపోతున్నాయి. వాస్తవానికి పాలు, పెరుగులో ఇవి వాడడం వల్ల చర్మం, కళ్ల దురద, దగ్గు, నీరసం, శ్వాససంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ప్రధానంగా వయసు మీద పడినవారిపై మరింత ప్రభావం చూపుతాయి.

తినే.. ప్రతీది కలుషితమే..



తినే ప్రతి పదార్థం కలుషితమవుతోంది. చివరికి స్వచ్ఛమైన పాలను వదలడంలేదు. పాలు ఎక్కడ కొంటున్నాం.. అంత తాజాగా ఎలా ఉంటున్నాయి వంటి విషయాలను గమనించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తేడాలు గమనిస్తే వెంటనే ఆహార నియంత్రణ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఆహార పదార్థాలు నాసిరకం అని తేలితే జేసీ కోర్టులో జరిమానాలు విధిస్తారు. ఈ కేసుల్లో రూ.10 వేల నుంచి రూ.మూడు లక్షల వరకు జరిమానాలు విధించే అవకాశం ఉంది. **- శ్రీనివాసరావు, ఆహార నియంత్రణ జిల్లా అధికారి, కాకినాడ**



తయారైన తాజా పాలు

కాకినాడలో కల్తీ పాలను పట్టేశారు!

కాకినాడ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : కల్తీ పాలను తయారు చేస్తున్న ఓ మిల్క్ పార్లర్‌పై ఆహార నియంత్రణ అధికారులు శుక్రవారం దాడి చేశారు. కాకినాడ ప్రతాప్ నగర్ వినాయకుడి గుడి సమీపంలో ఉన్న శ్రీసాయి శ్రీనివాసా మిల్క్ పార్లర్‌లో కల్తీ పాలు విక్రయిస్తున్నారని ఆహార నియంత్రణ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో కాకినాడ డివిజన్ అధికారి సుబ్బారావు తనిఖీ చేశారు. అక్కడ పాలు, పెరుగు తాజాగా ఉండేందుకు రసాయనాలు కలుపుతున్నట్టుగా అనుమానిస్తూ శాంపిల్స్ సేకరించారు. పాలు తాజాగా, చిక్కగా ఉండేందుకు కలిపే బెంజాయిక్ యాసిడ్ డబ్బా సీజ్ చేశారు. మట్టి ముంతల్లో ఉంచిన పెరుగులో స్కిమ్డ్ మిల్క్ పౌడర్ కలిపి విక్రయిస్తున్నట్టుగా తెలిసి.. వాటిని సీజ్ చేశారు. శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతున్నట్టు ఆహార నియంత్రణ జిల్లా అధికారి శ్రీనివాస్ తెలిపారు.



క్యూ..టమి!

ఏఎంసీ పాలకవర్గాలకు ఎదురుచూపులు

- త్వరలోనే పాలకవర్గాలు
- జిల్లాలో ఆరు ఏఎంసీలు
- సమస్యలతో సతమతం
- 64 మందికి 24 మంది సిబ్బంది
- అవుట్ సోర్సింగ్ 64 మంది
- అనపర్తి నుంచే ఆదాయం ఫుల్
- నిడదవోలుకు అతి తక్కువ
- జిల్లాలో 3 రైతు బజార్లు మూత

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి) నామినేటెడ్ పదవుల వైపు లోకల్ నాయకులు ఆశగా చూస్తున్నారు..సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటనతో కూటమి నాయకులంతా క్యూకడుతున్నారు.జిల్లా మార్కెట్ కమిటీ పాలకవర్గాల్లో స్థానం సంపాదించడానికి ప్రయత్నాలు ఆరంభించారు. త్వరలో ఏఎంసీ పాలకవర్గాలను నియమిస్తామని,అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించాలని ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇటీవల స్వయంగా సూచించిన సంగతి తెలిసిందే.దీంతో కూటమి శ్రేణులో సందడి మొదలైంది.జిల్లాలో ఆరు మార్కెట్ యార్డులకు ఆరు కమిటీలు నియమించాల్సి ఉంది.

తూర్పున ఆరు ఏఎంసీలు..

జిల్లాలో ఏడు నియోజకవర్గాలు ఉండగా.. ఆరు మార్కెట్ కమిటీలు ఉన్నాయి. రాజ మహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలకు ఒకటే ఉంది. అనపర్తి,రాజానగరం, కొవ్వూ రు, నిడదవోలు,గోపాలపురం నియోజవర్గాల పరిధిలో ప్రత్యేకంగా ఒక్కో కమిటీ ఉంది. అంటే జిల్లాలో ఆరుగురు మార్కెట్ కమిటీ చైర్మన్లు రాబోతున్నారు.వారితో పాటు డైరెక్టర్లను ఎన్నుకుని పాలకవర్గాలను ఏర్పాటు చేస్తారు. ఆరింటిలో కూటమి ఎలా పంచుకుంటుందో చూడాలి.సాధారణంగా టీడీపీకే ఎక్కువ ఉంటాయి.తర్వాత జనసేన, మూడో స్థానం బీజేపీకి ఉంటుంది. ఈ పదవుల కేటాయింపు ఎలా అనేదానిపై తర్జనభర్జనలు సాగుతున్నాయి

సమస్యలు తీర్చే వారేరి..

మార్కెట్ కమిటీలు చాలా కాలంగా లేకపోవడంతో జిల్లాలోని ఏఎంసీలు సమస్యలతో సతమతమవుతున్నాయి.మార్కెట్ కమిటీలు రైతులకు తోడ్పాటుగా ఉంటాయి. అయితే ప్రస్తుతం పాలకవర్గాలు లేక ఇబ్బందికరంగా మారింది.జిల్లాలో 12 చెక్ పోస్టుల ద్వారా సెస్ వసూలు చేస్తారు. ఆరు ఏఎంసీల పరిధిలో మొత్తం 128 మంది ఉద్యోగులు అవసరం. వీరిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు 64 మంది ఉంటారు. కానీ ప్రస్తుతం శాశ్వత ఉద్యోగులు కేవలం 24 మంది,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మాత్రం 64 మంది ఉన్నారు. జిల్లాలో 11 రైతు బజార్లు ఉండగా 8 మాత్రమే పనిచేస్తు న్నాయి. ఇక మొబైల్ రైతు బజారు ఉంది. అది నెలకోసారి ఓ రైతు బజారుకు మాత్రమే వెళుతుంది.దానిని మూలన పడేశారు. ఇటీవల సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేపరుమిల్లు ఎదురుగా ఆర్అండ్‌బీ వాంటే గృహాల సమీపంలో ఒక రైతు బజారుకు ప్రతిపాదించారు. కడియంలో ఒకటి, ధవళేశ్వరంలో మరొకటి నిర్మించనున్నారు.ఇవి గతంలోనే మంజూరైనప్పటికీ వైసీపీ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయాయి. రైతు బజార్ల నిర్మాణాలు పునాదుల్లోనే ఉన్నాయి.ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి వీటిపై దృష్టిపెట్టారు. త్వరలో వీటిని నిర్మించనున్నారు.

అనపర్తికి ఎక్కువ ఆదాయం

జిల్లా మార్కెట్ యార్డుల్లో అనపర్తికి ఎక్కువ ఆదాయం వస్తోంది. నిడదవోలుకు తక్కువ ఆదాయం వస్తోంది. 2024-25కి అనపర్తిలో రూ.13.47 కోట్ల వసూలు లక్ష్యం కాగా ఇప్పటికే 12.5 కోట్లు వసూలు చేశారు.రాజమండ్రిలో రూ.4.21 కోట్లు లక్ష్యం కాగా 1.74 కోట్లు మాత్రమే వసూలు చేశారు. కొవ్వూరులో రూ.5.05 కోట్లు లక్ష్యం కాగా రూ.1.85 కోట్లు మాత్రమే వసూలు చేశారు.గోపాలపురంలో రూ.3.47 కోట్లు లక్ష్యం కాగా వసూళ్లు రూ.1.82 కోట్లు. నిడద వోలులో రూ.1.5 కోట్లు లక్ష్యం కాగా రూ.1.62 కోట్లు వసూలు చేశారు. రాజానగరంలో రూ.3.13 కోట్లు లక్ష్యం కాగా రూ.1.86 కోట్లు వసూలు చేశారు.మార్చి 31వ తేదీనాటికి మొత్తం వసూళ్లు పూర్తి కావలసి ఉందని జిల్లా మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్ తెలిపారు.గతేడాది 118 శాతం సెస్ వసూలు చేసినట్టు చెప్పారు.



పీజీఆర్ఎస్‌లో రీసర్వే అర్జీలు 924 పరిష్కారం

కలెక్టర్ ప్రశాంతి

కోరుకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రీ సర్వే వేగవంతం చేయాలని..75 రోజుల్లో పరిష్కార దిశగా తీసుకున్న చర్యలకు చెందిన రికార్డులు అందజేయాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. కోరుకొండ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్‌తో కలిసి అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. రీ సర్వే అర్జీల పరిష్కారంలో జవాబుదారి తనం ఖచ్చితంగా పాటించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా రీ సర్వేకు చెందిన 924 అర్జీలను పరిష్కరించామని..వాటికి అనుసంధానంగా రికార్డులు అందజేయాలని సూచించారు.ప్రజల అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.తహశీల్దార్ సుస్వాగతం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా ఇంతే!

- నేటికీ ప్రారంభం కాని డార్మెటరీ
- కోరుకొండలో నిరుపయోగం
- రేపటి నుంచి నరసన్న ఉత్సవాలు
- పెందుర్తి దృష్టి పెట్టాలని డిమాండ్



నిరుపయోగంగా ఉన్న డార్మెటరీ

కోరుకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఆ భవనం నిర్మించి 8 ఏళ్లవుతోంది.. నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు.. దీంతో శిథిలావస్థకు చేరుతోంది.. దేవుడి భవనం ఎవరికి పట్టింది.. ఏ ఒక్కరూ అటు వైపు చూసిన దాఖలాలే ఉండడంలేదు.. దేవుడి చెంతనే నిర్మించినా సేవకు మాత్రం దూరంగానే ఉండడం గమనార్హం. చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కొండ దిగువన స్వామి వారి పాదాల సమీపంలో 2018లో రూ.35 లక్షలు వెచ్చించి నిర్మించిన భక్తుల డార్మెటరీ హాల్ ఈ నాటికి ప్రారంభానికి నోచుకోలేదు. డార్మెటరీ హాల్ నిర్మించిన తరువాత సుమారు 6 బ్రహ్మోత్సవాలు జరిగాయి.. అయితే డార్మెటరీ హాల్ మాత్రం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. అప్పటి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ హయాంలో అన్నవరం దేవస్థానం నిధులతో డార్మెటరీ హాల్ నిర్మించారు. అయితే ఈ డార్మెటరీ ప్రారంభోత్సవంపై గత ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కానీ ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కానీ చేసిన ప్రయత్నాలు ఫలించిన దాఖలాలు లేవు. కేంద్ర పురావస్తు పరిశోధన సంస్థ ఆధీనంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవస్థానంపైన కొండపైన, కొండ దిగువున కొండ చుట్టూ ఎలాంటి నిర్మాణాలు చేయాలన్నా అనుమతులు తీసుకోవాలి. కేంద్ర పురావస్తు సంస్థ అనుమతులు తీసుకోకుండా నిర్మించడం వల్లనే ఎనిమిదేళ్లయినా డార్మెటరీ హాల్ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.. ఇప్పటికే భవనానికి అమ ర్చిన డోర్లు,కిటికీలు దెబ్బతింటున్నాయి.మరో వైపు రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతోంది.కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి కల్యా ణోత్సవాలు ఆదివారం నుంచి నిర్వ హించేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికైనా కేబినెట్ హోదా కలిగిన పెందుర్తి వెంకటేష్ దృష్టి సారించి భవనం విని యోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని భక్తజనం కోరుతున్నారు.



ఆర్ట్స్ కళాశాలలో శిశు సంరక్షణ కేంద్రం

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని మాతృ అధ్యాపకులు, మాతృ విద్యార్థినుల సంరక్షణ కోసం కళాశాలలో ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేయడంతో పాటు వారికి వినోదం ఇచ్చే విధంగా ప్రాంగణం ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామచంద్ర,అధ్యాపకు లు బి.భవాని తదితరులు పాల్గొన్నారు.


జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పది విద్యార్థులు 254 మంది

రంగంపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా 254 మంది ప్రత్యేక అవసరాల గల విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నారని జిల్లా ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ ఎస్.కన్నబాబు అన్నారు. రంగంపేట భవిత కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. 2738 మంది విద్యార్థులు 19 భవిత కేంద్రాల్లో, 539 మంది స్పెషల్ ఎడ్యుకేషన్ పాఠశాలల్లో, 405 మంది భవిత కేంద్రాల్లోనూ చదువుతున్నారన్నారు.

ప్రజారోగ్య భద్రతకు కేంద్రం పెద్దపీట

జన ఔషధి దివస్‌లో ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం రూరల్ , మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన ఔషధి కేంద్రం వద్ద శుక్రవారం జన ఔషధి దినోత్సవం నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 7న జన ఔషధి దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు.జిల్లాలో 15 జన ఔషధి కేంద్రాలు ఉండగా రాజమహేంద్రవరంలో 7 ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రాల్లో అన్ని రకాల రోగాలకు 50 నుంచి 80 శాతం తక్కువ ధరకు మందులు లభ్యమవుతాయని తెలిపారు. 2034 రకాల మందులతో పాటు ఆపరేషన్‌కి సంబంధించి 300 పరికరాలు జన ఔషధి కేంద్రాల్లో లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు,డ్రగ్ కంట్రోల్ ఏడీ నాగమణి పాల్గొన్నారు.



మహిళా 'మణులు'

- వివిధ రంగాల్లో మహిళల రాణింపు
- ఇటు కుటుంబ బాధ్యతలు.. అటు అనేక పనుల్లో విజయాలు
- స్ఫూర్తిప్రదాతలుగా నేటితరం మహిళలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

స్త్రీ అంటేనే శక్తి స్వరూపంగా భావిస్తాం. కానీ అనాది నుంచి మహిళలు వంటింటికే పరిమితమైపోయారు. కానీ దశాబ్దాల కిందటే ఆకాశంలో సగం.. అవకాశంలో సగం అంటూ ఒక్కొక్క రంగంలో ప్రవేశించి తమ సత్తా చాటారు. ఆ తర్వాత అన్నింటా మేమే అన్నట్టు మహిళలు దూసుకెళుతున్నారు. ఇప్పుడు ఈ పని కేవలం పురుషులు మాత్రమే చేయగలరన్న రంగం లేదు. అన్నింటా వారు కాలుమోపడం కాదు, ప్రతి రంగంలోనూ తమదైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వీరి విజయాల వెనుక అలుపెరగని శ్రమ ఉంది. అనితర సాధ్యమైన స్థైర్యం ఉంది. ఇటు కుటుంబాన్ని, అటు తాము చేపట్టిన పనిని సమర్థవంతంగా నిర్వహిస్తూ విజయదుందుభి మోగిస్తున్నారు. చిన్నదో, పెద్దగా ఏదొక ఉపాధి.. లేదా ఉద్యోగం.. ఇలా విభిన్నమైన రంగాల్లో తమ కృషిని సాగిస్తున్న మహిళల పరిచయాలు ఇవి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయా మహిళల విజయ గాథలను.. మీరూ చదివేయండి..!







తయారు చేసిన తినుబండారాలతో సత్య.. ఉండలు, అచ్చుల తయారీలో బిజీగా ఉన్న మహిళలు, సత్య

థర్టీ ఇయర్స్.. 'ఉండ'స్త్రీ..

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

కొందరు వారసత్వంగా వచ్చిన వ్యాపారాన్ని మధ్యలోనే వదిలేస్తారు. కాలానుగుణంగా నిర్వహించలేకనో.. ఇతరత్రా కారణాలతో స్వస్తి పలుకుతారు.. మరికొందరు మాత్రం ఇలాంటి వ్యాపారాలను కొనసాగిస్తుంటారు. తమ కుటుంబ పోషణ కోసం తీవ్రంగా శ్రమిస్తుంటారు. ఇదే కోవకు చెందిన వారు ఆమె.. తమ అత్తమామలు, వారి పూర్వీకులు చేసిన తినుబండారాల తయారీ వ్యాపారాన్ని గత 30 ఏళ్లగా నిర్వహిస్తూ.. తనతో పాటు మరో 20 మందికి ఉపాధి చూపుతున్నారు. అందరి నోళ్లను తీపి చేస్తూ.. ఒక 'ఉండ'స్త్రీనే.. నడుపుతున్నారు. సాలిగ్రామ సత్య, శ్రీనివాస్ దంపతులు కాకినాడ నగరంలోని రాజాజీవీధి, నెల్లి అప్పన సెంటర్లో నివసిస్తున్నారు. సుమారు 30 ఏళ్ల కిందట సత్య ఓ సాధారణ గృహిణి, ఆమె భర్త శ్రీనివాస్ పోలియో బారిన పడడంతో ఒక చేయి పనిచేయదు.. వీరి కుటుంబీకులు గతంలో రకరకాల తినుబండారాలు తయారు చేసేవారు.. వారికి సత్య, ఆమె భర్త సహకరించేవారు.. తర్వాత కాలంలో తన భర్త, ఇద్దరి పిల్లల పోషణ భారాన్ని ఆమె తీసుకుంది. మరోవైపు శ్రీ సాయి బాలాజీ గ్రూపులో సభ్యురాలిగా చేరింది. మహిళా స్వయం సహాయక రుణాలను తీసుకుని తినుబండారాల వ్యాపారాన్ని సుమారు 30 ఏళ్లగా సక్సెస్ ఫుల్‌గా నడిపిస్తోంది. వేరుశెనగ ఉండలు, నువ్వుల ఉండలు, మరమరాల ఉండలు, పేలాల ఉండలు, నువ్వుల అచ్చులు, కరకజ్జపు ఉండలు, గుల్ల శనగపప్పు ఉండలు, కొబ్బరి ఉండలు.. ఇలా సుమారు పది రకాల తినుబండారాలను నిత్యం తయారుచేస్తున్నారు. వీటి తయారీ కోసం సుమారు 15 మంది మహిళలు ఉదయం పది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు పనిచేస్తున్నారు. వారి పనితీరు ఆధారంగా వారికి డెయిలీ పేమెంట్ అందజేస్తున్నారు. అంతేకాదు వీరు తయారీ చేస్తున్న ఈ తినుబండారాలను శుభ్రంగా ప్యాక్ చేసి.. విక్రయిస్తున్నారు. కాకినాడ నగరం, గ్రామీణ ప్రాంతాలతోపాటు యానాం, రామచంద్రపురం, ద్రాక్షారామం, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, గొల్లప్రోలు వంటి ప్రాంతాల నుంచి అనేక మంది చిరువ్యాపారులొచ్చి కొనుగోలు చేస్తున్నారు.

స్వశక్తితో ఎదగాలని.. : సత్య

"మా పెళ్లయిన కొత్తలో నేను, నా భర్త మా అత్తమామల వ్యాపారంపైనే ఆధారపడి జీవించేవాళ్లం.. తర్వాత వారి తదనంతరం.. ఆ వృత్తే జీవనాధారమైంది. అంతంతమాత్రంగా ఆర్థిక పరిస్థితులున్న తమకు మహిళా స్వయం సహాయక రుణాలు చేయూతగా నిలిచాయి. ఆ రుణాల ద్వారానే వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. నేనే కాదు.. నా వద్ద సుమారు 15 మంది నిత్యం మహిళలు పనిచేస్తున్నారు. వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. మాకు నగరపాలక సంస్థ మెప్మా అధికారులు కూడా బాగా సహకరిస్తున్నారు. ఇటీవలే మమ్మల్ని హైదరాబాద్ తీసుకువెళ్లారు. అక్కడ మూడు రోజులపాటు వ్యాపారాన్ని ఎలా మార్కెట్ చేసుకోవాలనే దానిపై శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ చేసేందుకు కూడా ప్రయత్నిస్తున్నాం"

అమ్మ స్ఫూర్తి.. ఉద్యోగ దీప్తి!

ఒకరు డీఎస్పీ.. మరొకరు మేజర్

అంబాజీపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. మాది శ్రీకాకుళం జిల్లా కొర్లకోట. తల్లితండ్రు లిద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి, ఆపై ఇంటర్, ఇంజనీరింగ్ వైజాగ్‌లో పూర్తిచేశాను. రెండేళ్లపాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కూడా చేశా. అమ్మ సుగుణవేణి పెళ్లయ్యాక కష్టపడి చదివి ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించారు. చెల్లి ప్రతిభ ఆర్మీలో మేజర్‌గా మధ్యప్రదేశ్‌లో పని చేస్తోంది. అమ్మ, చెల్లి స్ఫూర్తితో 2013 నుంచి గ్రూప్స్‌కు ప్రిపేరయ్యా. 2020లో గ్రూప్-2కు ఎంపికయ్యి ఎక్సైజ్ ఎస్ఐగా శ్రీకాకుళంలో తొలి పోస్టింగ్ వచ్చింది. ఏడాదిన్నర పాటు అక్కడ పనిచేశా. తర్వాత గ్రూప్-1 ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కఠోర శ్రమతో సాధన చేశాను. సమాజంలో యువత సోషల్‌మీడియా ప్రభావానికి గురికాకుండా.. ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో చదువుకోవాలని సూచిస్తున్నా. పోలీస్ ఉద్యోగమంటే కత్తిమీదసాము లాటింది, అయినప్పటికీ తన చెల్లి మేజర్‌గా పనిచేస్తుండడంతో ఆమె అందించే ధైర్యసహాయంతో ఈ ఉద్యోగంలో చేరాను.





డీఎస్పీ శిక్షణ పూర్తిచేసుకుని కొత్తపేట సబ్ డివిజన్‌లో... కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు శిక్షణ పొందు తున్నాను. అంబాజీపేట ఎస్ఐగా తొమ్మిదివారాల పాటు శిక్షణ ఉంటుంది.

చెయ్యేరు టూ.. శ్రీహరికోట

- ఇస్రోలో శాస్త్రవేత్తగా రాణిస్తున్న తేజస్విని



కాట్రేనికోన, మార్చి7 (ఆంధ్రజ్యోతి): ఆమె సామాన్య రైతు కుటుంబంలో పుట్టి.. ఉన్నత విద్యనభ్యసించి శ్రీహరికోటలో సైంటిస్టుగా రాణిస్తూ పలువురి అభినందనలు పొందుతున్నారు. చెయ్యేరుకు చెందిన చిక్కం కాశీవిశ్వేశ్వరరావు, సత్యవతి దంపతుల కుమార్తె తేజస్విని. ఈమె ఒకటి నుంచి ఐదో తరగతి వరకు వివేకానంద పబ్లిక్ స్కూల్, ఆరు నుంచి పదోతరగతి వరకు అమలాపురం ఆదిత్య స్కూల్, అనాతవరం ప్రసిద్ధలో పాలిటెక్నిక్, బీవీసీ కళాశాలలో ఇంజనీరింగ్ చదివారు. ప్రస్తుతం రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో పనిచేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో 'ఆంధ్రజ్యోతి' మాట్లాడుతూ భారత అంతరిక్ష కేంద్రంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతోందన్నారు. ఉద్యోగంలో చురుగ్గా రాణిస్తూ కోనసీమకే ఆణిముత్యంగా నిలిచారు.

సుస్వరాణులు

- డోలు సన్నాయిలో ఉద్దండులు
- శాస్త్రీయ సంగీతంలో రాణిస్తున్న ఏడిద మహిళలు



శాస్త్రీయ సంగీతంలో రాణిస్తున్న వెంటూరి కుటుంబ మహిళలు

మండపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇళ్లల్లో శుభకార్యాలు, దేవాలయాల్లో ఉత్సవాలు, ప్రముఖుల సన్మానాల సమయంలో వినిపించే శాస్త్రీయ సంగీత వాయిద్యాలు డోలు సన్నాయి. భారతీయ శాస్త్రీయతకు అద్దం పట్టె డోలు సన్నాయి మేళమంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. డోలు సన్నాయి అనే సరికి అందరు మగాళ్ల మాత్రమే కనిస్తారు. అలాంటి శాస్త్రీయ సంగీతంలో 80 ఏళ్ల చరిత్ర కలిగిన కళాకారుల కుటుంబ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో ఉంది. కాని గ్రామానికి చెందిన వెంటూరి సాహెబ్ కుటుంబం 80 ఏళ్ల నుంచి శాస్త్రీయ సంగీత కళను పోషిస్తోంది. వీరి కుటుంబంలో 25 మందికి పైగా కళాకారులు వున్నారు. ఏడిదలో వెంటూరి సాహెబ్ డోలు సన్నాయి అంటే తెలియని వారుండరు. ఆ కుటుంబంలో పురుషుల తోపాటు మహిళలు సంగీతంలో రాణిస్తున్నారు. అలాగే మనుమరాళ్లు ఆయన కళను కొనసాగిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. కుటుంబ సభ్యులు వద్ద నేర్చుకున్న విద్యలో రాణిస్తున్న మహిళ కళాకారిణులు రాష్ట్రంలో సుప్రసిద్ధ దేవాలయాలు, రాజకీయ ప్రముఖుల ఇంట పెళ్లిళ్ల శుభకార్యాలలో వీరి కళ ద్వారా ఏడిద గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు. వీరు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. వీరి కళా నైపుణ్యానికి పలువురు సింహ తలాటాలు, గండపెండారాలు,బంగారు కడియాలు, వివిధ బహుమతులతో సత్కరించారు.



నాదస్వరంలో రాణించుతున్న సీతారత్నం సోదరిమణులు

పురుషులతో సమానంగా..

డోలు సన్నాయి మేళంలో డోలు, సన్నాయి, చిన్నహార్మోనియం బాక్సుతాళం ఉంటాయి. ఆరు నుంచి 8మంది వరకు బృందంగా కచేరి నిర్వహిస్తారు. సాధారణంగా మగవాళ్ల డోలు వాయించుతుంటే మహిళలు మాత్రం నాద స్వరం వాయించుతారు. ఎక్కడ వీరు కచేరి చేసినా అందులో ప్రత్యేక ఆకర్షణగా మహిళలు ఉంటారు. ఎక్కడ కార్యక్రమం జరిగినా కటుంబ సమేతంగా శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహిస్తుంటారు. తమ కుటుంబంలో మహిళలకు తామే శిక్షణ ఇచ్చి కళాకారులుగా తయారు చేస్తామని వెంటూరి సాహెచ్ మనుమడు వెంటూరి సాహెబ్(చిన్న) తెలిపారు.

మా నాన్న వద్ద నేర్చుకున్నాను

మా నాన్న వెంటూరి సత్యనారాయణ ఉచితంగా చాలామందికి డోలు సన్నాయి వాయిద్యం నేర్పించేవారు. అందరితోపాటు నేను కూడా వాళ్లతో నాద స్వరం నేర్చుకున్నాను. అనేక కచేరిలలో పాల్గొన్నాను. అప్పుడు నేర్చుకున్న విద్య ఇప్పుడు నన్ను కళాకారిణిగా గుర్తింపు తేవడంతోపాటు నా కుమారుడు కూడా డిగ్రీ చదువుకుంటూ నాతో పాటు ఈ రంగంలో రాణిస్తున్నాడు. ఇలా మా వంశ పారంపర్యంగా మా తాత నుంచి నేటి వరకు ఈ కళలో రాణించడం అదృష్టంగా భావిస్తున్నాను.

-డి.సీతారత్నం, సంగీత కళాకారిణి, మండపేట.

మంచి గుర్తింపు వచ్చింది



మా కుటుంబ సభ్యులతో కలిసి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌చ ఒడిస్సా తదితర రాష్ట్రాల్లో కూడా శుభ కార్యాలు, దేవాలయాల్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటుంటాం. మా కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనే కార్యక్రమం మాకేంతో ఆనందాన్ని కలిగిస్తుంది. శాస్త్రీయ సంగీతానికి నేటికీ ప్రోత్సాహం తగ్గలేదు. ఈ కళ ద్వారా మాకు మంచి గుర్తింపు వచ్చింది.

-వెంటూరి రమాదేవి, సంగీత కళాకారిణి, ఏడిద.

సమాజ సేవకులు

- సామాజిక సేవలో వైశ్య మహిళలు
- వాసవీ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్
- 11 ఏళ్ల నుంచి సేవా కార్యక్రమాలు



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం



వ్యవస్థాపకురాలు శ్రీదేవి

మండపేట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మానవసేవే మాధవసేవ. సేవ చేసేందుకు చదువుతో పని లేదు. ధనంతో పని లేదు. కేవలం సంకల్పబలం, చేయాలనే పట్టుదల ఉంటే చాలు ఏదైనా చేయవచ్చు అంటున్నారు మండపేట పట్టణానికి చెందిన వైశ్య మహిళలు. వాసవీ మహిళా వెల్ఫేర్ అసోషియేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు వారణాసి శ్రీదేవి 11 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా 30మంది మహిళలతో కలిసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రతియేటా మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణ, వృద్ధులు, అనాథలకు శీతాకాలంలో దుప్పట్ల పంపిణీ, వేసవిలో చలివేంద్రాల నిర్వహణ, మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

ఆలోచన ఎలా వచ్చింది..

మండపేటకు చెందిన వారణాసి శ్రీదేవి, 9వ తరగతి వరకు చదువుకున్నారు. 2009లో ఆమె స్నేహితురాలు ఆసుపత్రిలో ప్రసవ సమయంలో రక్తం కోసం ఇబ్బంది పడుతోంది. ఆ సమయంలో రక్తం లభ్యం కావటం ఇబ్బందికరంగా మారింది. రక్తం లభ్యం అయినప్పటికీ చివరికి తల్లీబిడ్డ దక్కలేదు. వారిమరణంతో తీవ్రంగా కలత చెందిన శ్రీదేవి మహిళ మరణానికి ప్రధాన కారణం రక్తం లభ్యం కాకపోవడమేనని చలించి ఆమె తొలిసారిగా మహిళలు కూడా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్న ఆలోచన రావడం ఆనాటి నుంచి ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి 100 మంది రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా మారారు. యేటా నిర్వహించే రక్తదాన శిబిరంలో 100 ప్యాకెట్‌లు సేకరించి కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంకుకు రక్తం ఇస్తున్నామని ఆమె చెప్పారు. అలాగే తమ ట్రస్టు ద్వారా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, వేసవిలో చలివేంద్రాలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తమ ట్రస్టుకు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇమ్మిడిశెట్టి నాగభూషణం సహకారం అందిస్తున్నారన్నారు. తమ సొంత నిధులు, దాతలు ముందుకు వచ్చి సహకారం అందిస్తుంటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీదేవి చెప్పారు.

సూర్యకిరణాలు

- ఆదర్శంగా సూర్య గ్రూపు సభ్యులు
- ఏలేశ్వరంలో స్వయం ఉపాధిలో రాణిస్తున్న మహిళలు



రొట్టెలు తయారు చేస్తున్న పొదుపు సంఘం మహిళలు

ఏలేశ్వరం, మార్చి 7(ఆంధ్ర జ్యోతి): గతంలో బ్యాంకులు మంజూరు చేసిన సొమ్మును సమానంగా పంచుకోవడం ఆనవాయితీగా ఉండేది. కానీ ప్రభుత్వం, అధికారుల కృషితో బ్యాంకులు సమకూర్చుతున్న రుణాలను పంచుకోకుండా ఆర్థిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో మెప్మా సౌజన్యంతో మహిళా సంఘాలు చురుకుగా పనిచేస్తున్నాయి. పట్టణానికి చెందిన సూర్య గ్రూపు సభ్యులు చేపట్టిన కార్యక్రమాలే దీనికి నిదర్శనం.

బ్యాకరీ నిర్వహిస్తూ..

పట్టణంలోని వెంగళరావు కాలనీలో 2001 సంవత్సరంలో సూర్య గ్రూపును ప్రారంభించారు. ఈ సంఘానికి అధ్యక్షురాలిగా పైడితల్లి, కార్యదర్శిగా గంగాభవాని వ్యవహరిస్తున్నారు. వీరితోపాటు మరో 8మంది కలిసి బ్యాంకులు ఇచ్చిన రుణాన్ని సద్వినియోగం చేసునే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో బ్యాంకు ఇచ్చిన రూ.8 లక్షలతో బేకరీ యూనిట్‌ను ప్రారంభించారు. గ్రూపు సభ్యులు సమష్టిగా పనిచేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రొట్టెలు, రస్కులు, ఇతర బేకరీ తినుబండారాలను తయారు చేస్తూ స్థానికంగా అమ్మడమే కాక ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా విక్రయాలను సాగిస్తున్నారు. ఆరంభంలో కొంచెం ఇబ్బందులు పడినా సభ్యులంతా సహకరించడంతో వ్యాపార కార్యక్రమం సులభంగానే ఉందని మహిళలు తెలుపుతున్నారు. మెప్మా, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ గళ్లా సాయికుమార్ సంఘాలను ప్రోత్సహిస్తున్నారని వారు అంటున్నారు. నష్టాలు రాకుండా వారి కుటుంబ జీవనోపాధికి ఈ ఆర్థిక కార్యక్రమం దోహదపడుతుందని సూర్య గ్రూపు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మహిళ బలమే..కుటుంబ బలం

'నన్నయ' వీసీ ప్రసన్నశ్రీ.. జేఎన్టీయూకేలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీలు ప్రసాద్,ప్రసన్నశ్రీ



జేఎన్టీయూకే, మార్చి7(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె కుటుంబాన్ని బలపరుస్తుందని ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూకేలోని అలూమ్నీ ఆడి టోరియంలో శుక్రవారం జేఎన్టీయూకే ఉపకులపతి సీఎస్ఆర్కే ప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసన్నశ్రీ మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన, సాధికారత సమాన అవకాశాలను ప్రోత్సహించేందుకు మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను మహిళ అలవోకగా నిర్వహించగలదన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అవకాశాలు కోసం ఎదురుచూడకుండా అవకాశాలను అందిపుచ్చుకుని తమను తాము నిరూపించుకోవాలన్నారు. వర్శిటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకూ రూ.20,000 చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తుండగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రతీ విద్యార్థినికి స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు ఫౌండేషన్ ఛైర్మన్ అవెంటెల్ కంపెనీ సీఈవో డాక్టర్ అబ్బూరి విద్యాసాగర్, మేనేజింగ్ ట్రస్టీ శారద ముందుకువచ్చారన్నారు. అనంతరం వీసీ ప్రసన్నశ్రీని సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. వర్శిటీ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ గ్రీవెన్సెస్ డైరెక్టర్ యూవీ రత్నకుమారి కోఆర్డినేటర్ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రెక్టార్ కేవీ రమణ, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

10న కాకినాడలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ, మార్చి7 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కే.లచ్చారావు తెలిపారు. ఫైక్లాస్ కంపెనీల్లో గ్రేత్ అసోసి యేట్, భవి క్రియేషన్స్ కంపెనీలో డిజైనర్, టెలీకాలర్, మార్కెటింగ్ పర్సన్స్, ఆక్వా ప్రాసె సింగ్ కంపెనీలో వివిధవిభాగాలు, ఇసుజు మోటార్స్ ఇండో ఎం ఐఎం, హోండాయ్ మోబీస్, పానా సోనిక్, కెఐఎంఎల్ కంపె నీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. ఆసక్తి గలవారు ఆ రోజు ఉదయం 9 గంటలకు కాకి నాడ కలె క్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో హాజ రుకావాలన్నారు. వివరాలకు 7799376333లో సంప్రదించాలన్నారు.


అద్వితీయం.. సీతారామచంద్రస్వామి మహోత్సవం

సర్పవరం జంక్షన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో హనుమ, లక్ష్మణ సహిత సీతారామచంద్రస్వామి జీర్ణోద్ధరణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం రెండోరోజు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి జీర్ణోద్ధరణ మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాన్ని భీమవరం త్రిదండి రామచంద్ర జీయర్‌స్వామి, గోవింద జీయర్, త్రిదండి అహోబిలం రామానుజజీయర్ స్వామీజీ హాజరై ప్రారంభించారు. భక్తుల నడుమ వైభవంగా నిర్వహిస్తున్నారు.

సాలెగూడు.. అల్లే చూడు..!

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నరేంద్రగిరి కొండ మార్గంలో శుక్రవారం తెల్లవారుజామున మంచుకురిసే వేళలో పొదల మాటున ఓ సాలీడు గూడు అల్లుతుండగా ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్ మనిపించిందిలా... - ప్రత్తిపాడు


వేకువజామున గూడు అల్లుకుని..


తెల్లవారుతున్న సమయంలో తీగలమయమై...


తెల్లారేసరికి చెట్టు కొమ్మలకు వేలాడుతూ కనిపించి...

అభివృద్ధి పనులకు ఆమోదం

- అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సమావేశం
- 43 అజెండాలు ప్రవేశపెట్టిన అధికారులు
- పాత, కొత్త సీసీ కాటేజీ, ప్రకాష్‌సదన్ నందు సుమారు రూ.కోటితో మరమ్మతులు
- 70శాతం కేంద్రనిధులు, 30 శాతం దేవస్థానం నిధులతో కొండ దిగువున పనులు
- సత్యదేవుడి వార్షిక కల్యాణ నిర్వహణకు ఆమోదం

అన్నవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం దేవస్థానం ఛైర్మన్ ఐవీ రోహిత్ ఆమోదం తెలిపారు. శుక్ర వారం జరిగిన ట్రస్టు బోర్డు సమావేశంలో ఈవో సుబ్బారావు, అన్ని విభాగాల ఏఈఈలు, సూపరెంటెండెంట్‌లు పాల్గొని 43 అజెండాలు ప్రవేశపెట్టారు. వాటిలో ప్రధానంగా రూ.39.75 లక్షలతో ప్రకాష్‌సదన్, రూ.39.95 లక్షలతో కొత్తసీసీ కాటేజీ, రూ.40లక్షల వ్యయంతో పాతసెంటినరీ కాటేజీలో మరమ్మతులు, లీకేజీలు అరికట్టడానికి రూపొందించిన అంచనా వ్యయాన్ని ఆమోదించి దేవదాయ కమిషనర్‌కు నివేదించాలని ఆమోదించారు. సత్యదేవుడి వార్షిక కల్యాణానికి రూ.27 లక్షలతో విద్యుద్దీప అలంకరణలు, లైవ్‌టెలికాస్టు, క్లాత్‌డెకరేషన్, తదితర పనులుకు ఆమోదం లభించింది. కొండదిగువున భక్తుల సౌకర్యార్థం 70శాతం కేంద్రప్రభుత్వ నిధులు, 30 శాతం దేవస్థానం నిధులతో టాయిలెట్స్ నిర్మాణం, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు ఆమోదించి దేవదాయ కమిషనర్‌కు నివేదించాలని సూచించారు. వ్రత పురోహితులకు ప్రస్తుతం టిక్కెట్ల ధరపై ఇస్తున్న రెమ్యునరేషన్‌లో జీతాలు పోను ఏరియర్స్ రూపంలో ఇచ్చే మొత్తాన్ని 50 శాతం నుంచి 60శాతానికి పెంపు, కార్పస్ ఫండ్‌ను 50నుంచి 40శాతానికి తగ్గించి పురోహితుల వేతనాన్ని వార్షికపెంపు రూ.1000 నుంచి రూ.2000, పింఛన్‌ను రూ.500 నుంచి రూ.1000కి పెంచాలనే అభ్యర్థనను ఆమోదించి దేవదాయ కమిషనర్ ఆదేశాలతో అమలుచేయాలని పేర్కొన్నారు. స్వామివారి ప్రసాదానికి వినియోగించే ఆవు నెయ్యి కిలో రూ.590కి విజయాడైరీ, సంఘం డైరీలు లోయెస్ట్ టెండర్ కోడ్ చేయగా వాటిని ఆమోదించారు. ఎండ వల్ల రత్నగిరిపై భక్తుల కాళ్లు కాలకుండా ఉండేందుకు రూ.3.65 లక్షలతో కూల్‌పేయింట్ వేయడానికి, రూ.22 లక్షలతో సత్యదేవుడి వార్షిక కల్యాణ నిర్వహణ, రూ.10 లక్షలతో రథశాల వద్ద పనులు, రూ.11.26 లక్షలతో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణాలకు వ్యయం, రూ.9లక్షలతో కేశఖండనశాల వద్ద టాయిలెట్ల నిర్మాణం, రూ.3.75 లక్షలతో దేవస్థానం ఆసుపత్రికి రంగులు, బలిఘట్టం సత్యదేవుడి ఆలయంలో అవసరమైన సిబ్బంది నియామకం తదితర పనులకు ఆమోదం లభించింది.

కారు ఢీకొని ఉపాధ్యాయుడి మృతి

అటవీ శాఖ ఉద్యోగినికి తీవ్ర గాయాలు


మృతిచెందిన చిన్నబ్బాయి

గోకవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందగా అటవీశాఖ ఉద్యోగిని తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. వై.రామవరం మండలం గాలిపాడు గ్రామానికి చెందిన వలల చిన్నబ్బాయి (52) జగ్గంపేట మండలం గోవిం దపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తు న్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో గోకవరంలో నివాసముంటున్నారు. శుక్రవారం విధుల నిమిత్తం చిన్నబ్బాయి మోటారుసైకిల్ పై పాఠశాలకు గోవిందపురం బయలుదేరారు. మార్గ మధ్యలో అటవీశాఖలో కొత్తపల్లి బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రెడ్డి విజయదుర్గ అనే ఉద్యోగిని ఆయనను లిఫ్ట్ అడిగారు. దీంతో ఆమెను కూడా మోటారు సైకిల్‌పై తీసుకెళ్తుండగా కొత్తపల్లి గ్రామ శివారున ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో కాకినాడ వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు వారి మోటారుసైకిల్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్నబ్బాయి అక్కడికక్కడే మృతిచెందగా విజయదుర్గకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో గోకవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో... సీఏలదే కీలకపాత్ర

ఐసీఏఐ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్


కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రసన్నకుమార్

కాకినాడ సిటీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థికాభివృద్ధిలో చార్టెర్డ్ అకౌంటెంట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని ఇండియన్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఇనిస్టిట్యూట్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు డి.ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. కాకినాడలోని చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఇనిస్టిట్యూట్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలోని భారత రత్న ఏపీజే అబ్దుల్ కలామ్ విగ్రహానికి, ఐసీఏఐ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవి కపాడియా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఐసీఏఐ ఆధ్వర్యాన అమరావతిలో ఎంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. సంస్థ కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ జీఎస్‌టీ చట్టంపై అవగాహన కల్పించడంలో చార్టెర్డ్ అకౌంటెంట్స్ విశేష కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌ను శాలువాతో సత్కరించారు. కాకినాడ చాప్టర్ ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, కార్యదర్శి పాండు రంగమూర్తి కోశాధికారి సూర్యనారాయణ మూర్తి, లోక్‌నాథ్, వెంకటరమణ,చార్టెర్డ్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

పెళ్లి బృందం వ్యాన్ బోల్తా

ఏలూరు నుంచి అన్నవరం వెళ్తుండగా ప్రమాదం

పలువురికి స్వల్పగాయాలు


బోల్తా పడిన వ్యాన్

రాజానగరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వివాహం అనంతరం అన్నవరం సత్యదేవుని సన్నిధిలో వ్రతం జరిపించేందుకు నూతన వధూవరులు, బంధువులతో పయనమైన వ్యాన్ మార్గమధ్యలో తూర్పుగోదావరి జిల్లా తూర్పుగోనగూడెం వద్ద జాతీయ రహదారిపై బోల్తా పడింది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు జిల్లా పెదవేగి మండలం జయపురం గ్రామం నుంచి నూతన వధూవరులు, బంధుగణంతో వ్యాన్‌లో అన్నవరం సత్యదేవుని దర్శనానికి బయల్దేరారు. మార్గమధ్యలో తూర్పుగోనగూడెం వద్దకు చేరుకునే సరికి వ్యాన్ స్టీరింగ్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి హైవే నుంచి సర్వీసు రోడ్డుకు అమర్చిన ఐరన్ మెస్‌తో పాటుగా విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొని వ్యాన్ బోల్తా పడింది. ప్రమాదంలో నూతన వధూవరులకు గాయాలేమీ కాలేదు. స్వల్పగాయాలైన కొందరికి 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారు. సమాచారం అందుకున్న రాజానగరం ఏఎస్ఐ మణి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం బంధువులంతా అన్నవరం వెళ్లారు.

చెట్టు పై నుంచి పడి యువకుడి మృతి

మారేడుమిల్లి, మార్చి7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుండాడ పంచాయతీ కుండాడ గ్రామానికి చెందిన కుండ్ల సురేష్ రెడ్డి(27) చింత పండు కోసేందుకు చెట్టు పైకి ఎక్కి కాలు జారి కింద పడిపోయాడు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే దొరబాబు

కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అదే బాటలో జడ్పీ వైస్‌చైర్మన్, పలువురు ప్రజాప్రతినిధులు



పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే దొరబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్

పిఠాపురం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం దొరబాబుకు పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు జనసేనలో చేరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ కొత్తపల్లి పద్మబుజ్జి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మొగలి బాబ్జీ, ఏలేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం ఏరియా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపల్లి చినబాబీ, డాక్టర్ సెల్స్ విభాగానికి చెందిన డాక్టర్ పంతం రాధేష్, శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం మాజీ ఛైర్మన్ రెడ్డెం జనార్ధన్, అర్బన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు సహా పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సొసైటీ అధ్యక్షులు, వైసీపీ కీలక నేతలు జనసేనలో చేరగా వారిని పవన్ ఆహ్వానించారు. మరికొంత మంది వైసీపీ సర్పంచ్‌లు, ముఖ్యనేతలను రాష్ట్ర మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీలోకి ఆహ్వానించి జనసేన కండువాలు కప్పారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్, శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, పిఠాపురం జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులున్నారు.

తాటిపర్తిలో ఉభయ తెలుగురాష్ట్రాల

నాటక పోటీలు ప్రారంభం


గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో నాటక పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

గొల్లప్రోలు రూరల్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. అపర్ణా నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో అపర్ణా కళాతోరణం బత్తుల మురళీకృష్ణా కళా వేదికపై ఈనెల 12వరకూ జరిగే ఈ పోటీలను జనసేన నాయకుడు ఓదూరి కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అపర్ణా ఆలయ కమిటీ ఛైర్మన్ కుంపట్ల సత్యనారాయణ, ప్రధాన అర్చకుడు ఆకొండి ప్రభాకరశాస్త్రి, జనసేన మండలాధ్యక్షుడు అమరాది వల్లీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణమూర్తి, నాటక కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

అమలాపురం టౌన్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కారు బాడుగ విషయంలో పార్టనర్స్ మధ్య ఏర్పడిన వివాదంలో మాటామాటా పెరగడంతో మనస్తాపం చెందిన వివాహిత అంకల వల్లీశ్రీదుర్గ (32) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పట్టణ సీఐ పి.వీరబాబు శుక్రవారం తెలిపారు. మృతురాలి తల్లి అంకల రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహానికి శవపంచనామా పూర్తి చేసి పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అమలాపురం ముస్లింవీధికి చెందిన వల్లీశ్రీదుర్గ అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన సానబోయిన శివాజీ ప్రైవేటు బ్యాంకులో పనిచేసేవారు. వారిద్దరు కలిసి బ్యాంకులో లోను తీసుకుని కిరాయికి తిప్పేందుకు కారును కొనుగోలు చేశారు. రూ.2.80లక్షలు పేమెంట్‌గా చెల్లించి రూ.7లక్షలుఫైనాన్స్ మీద కారును తీసుకుని గత కొంతకాలంగా కిరాయికి తిప్పుతున్నారు. గతంలో కిరాయి డబ్బులు పంపకాల విషయంలో ఎటువంటి వివాదాలు లేవు. ఇటీవల కుంభమేళాకు వెళ్లిన కారు మరమ్మతులకు రావడంతో కారును తాను నడుపుతానని శివాజీ పట్టుబట్టాడు. దానికి తోడు కిరాయి విషయంలో ఇద్దరి మధ్య వివాదం ఏర్పడింది. సక్రమంగా కిరాయి సొమ్ములు ఇవ్వడం లేదని ఇటీవల జరిగిన అనేక విషయాలను వివరిస్తూ వల్లీశ్రీదుర్గతో శివాజీ ఘర్షణకు దిగాడు. మాటామాటా పెరిగింది. దాంతో మనస్తాపం చెందిన వల్లీశ్రీదుర్గ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి భర్త రెడ్డి సతీష్‌తో పాటు ఒక పాప ఉంది. మృతురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కిశోర్‌బాబు తెలిపారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

కాకినాడ క్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత కారణాలతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం కాకినాడలో జరిగింది. బ్యాంక్‌పేటకు చెందిన వి.అనీల్‌కుమార్ (22) అవివాహితుడు. ఆనంద్ థియేటర్ సమీపంలో ఓ ఛార్టెర్డ్ అకౌంటెంట్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఆ యువకుడికి ఏమి కష్టం వచ్చిందో తెలియదు కానీ గురువారం రాత్రి అనీల్‌కుమార్ కుటుంబమంతా భోజనం చేసి నిద్రించారు. శుక్రవారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో తండ్రి రవికుమార్ లేచి చూసేసరికి అనీల్‌కుమార్ గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని కనిపించాడు. వెంటనే జీజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో అనీల్‌కుమార్ మృతిచెందాడు. త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అపహరణ కేసులో...

నిందితుడి అరెస్ట్

గోకవరం, మార్చి7 (ఆంధ్రజ్యోతి): బాలిక అపహరణ కేసులో రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన యువకుడు రాయుడు శివను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ వీఎన్వీ పవన్‌కుమార్ శుక్రవారం తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదుతో ఈనెల 5న మిస్సింగ్ కేసుగా నమోదు చేశామన్నారు. బాలికను శివ పెళ్లి పేరుతో అపహరించుకుపోయినట్టు తేలడంతో అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా 15 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ పేర్కొన్నారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)
వీరవరం బ్రాంచి, డి.నెం.201-1బి, వీరవరం గ్రామము, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533126. ఫోన్: 9100903272.
Lr No.7181/SARFAESI/2024-25/77 Date : 01-03-2025

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

To: ఋణగ్రహీత: 1) శ్రీ నంబూరి సుబ్బరాజు, తండ్రి : వెంకట సూర్యనారాయణరాజు, డి.నెం.1-62, మెయిన్ రోడ్, ఉచ్చిలి గ్రామము, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533235, **హామీదారు(లు): 2) శ్రీ యర్రంశెట్టి శ్రీనివాస్, తండ్రి: వీర్రాజు,** డోరు నెం.6-641/1, జగతావారివీధి, కడియం గ్రామము, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533126, **తనఖాదారు: 3) శ్రీ నంబూరి సుబ్బరాజు, తండ్రి: వెంకట సూర్యనారాయణరాజు,** డి.నెం.1-62, మెయిన్ రోడ్, ఉచ్చిలి గ్రామము,ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533235.

విషయము : శ్రీ నంబూరి సుబ్బరాజుకు చెందిన ఆస్తి విక్రయము గురించి. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వీరవరం బ్రాంచ్ వారికి ఋణపడిన పైకము వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వీరవరం బ్రాంచి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద డి.02-09-2022న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.18-03-2023**న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వీరవరం బ్రాంచ్** కు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి **30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది.**

ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడు అమ్మకపు నోటీసు ద్వారా తెలియజేయబడును. మరియు ఆస్తి అత్యధిక ధరను అందించే వ్యక్తికి విక్రయించబడుతుంది. కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు

ఆస్తి వివరములు : ప్రదేశం: ఐటమ్ 1 : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం సబ్‌రిజిస్ట్రీ, ఆత్రేయపురం మండలం, ఉచ్చిలి గ్రామ తాలూకా, ఉచ్చిలి గ్రామపంచాయతీ పరిధిలోని ఉచ్చిలి గ్రామము, సర్వే నెం.: సర్వే నెం.33/1ఎ, డోరు నెం.1-62కు సమానమైన కొత్త డోరు నెం.1-54 నందు, **విస్తీర్ణము** : 515.00 చ॥గ॥లు, ఆర్.సి.సి. అప్‌స్టేయర్స్ బిల్డింగ్, **యజమాని పేరు : శ్రీ నంబూరి సుబ్బరాజు. దీనికి హద్దులు : తూర్పు :** నంబూరి సత్యనారాయణ రాజుకు చెందిన గోడ -40.3 అ॥; **దక్షిణం:** మేగ్నేని అప్పల నరసింహరాజు, శివరామకృష్ణ రాజుకు చెందిన పై అంతస్తు బిల్డింగ్ కొంత విస్తీర్ణము మరియు స్థలము నుండి కొంత విస్తీర్ణము -115.6 అ॥; **పడమర :** ఉచ్చిలి నుండి వసంతవాడ గ్రామానికి వెళ్ళు రోడ్డు-40.0 అ॥, **ఉత్తరం :** ఐటమ్ నెం.2 నుండి కొంత విస్తీర్ణము మరియు సరిపెళ్ళ సత్యనారాయణ రాజు యొక్క డాబా ఇంటి నుండి కొంత విస్తీర్ణము-115.06 అ॥.

ఆస్తి వివరములు : ప్రదేశం: ఐటమ్ 2 : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం సబ్‌రిజిస్ట్రీ, ఆత్రేయపురం మండలం, ఉచ్చిలి గ్రామము తాలూకా, ఉచ్చిలి గ్రామపంచాయతీ పరిధిలోని ఉచ్చిలి గ్రామము, సర్వే నెం.: సర్వే నెం.33/1ఎ, డోరు నెం.1-62కు సమానమైన కొత్త డోరు నెం.1-54 నందు, **విస్తీర్ణము : 191.43.00** చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము, **యజమాని పేరు : శ్రీ నంబూరి సుబ్బరాజు. దీనికి హద్దులు : తూర్పు :** నంబూరి సత్యనారాయణ రాజుకు చెందిన గోడ -44.09 అ॥; **దక్షిణం:** ఐటమ్ నెం.1; **పడమర :** సరిపెళ్ళ సత్యనారాయణ రాజు యొక్క డాబా ఇల్లు మరియు స్థలము నుండి కొంత విస్తీర్ణము -44.09 అ॥, **ఉత్తరం :** ఉమ్మడి నడకమార్గం -36.0 అ॥.

తేది : 01-03-2025 సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలము : వీరవరం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, వీరవరం - 9121107061.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్., కాకినాడ
బంగారు నగల బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఈ దిగువ తెలిపిన వ్యక్తులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణము గడువు మీరిన తర్వాత పలు నోటీసులు పంపిన అప్పు చెల్లించి యుండలేదు. సదరు అప్పు వసూలు కొరకు బ్యాంకు నిబంధనలను అనుసరించి 19-03-2025వ తేది బుధవారము మధ్యాహ్నము 2.00 గంటలకు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కాకినాడ, కేంద్ర కార్యాలయము (నాగమల్లితోట జంక్షన్) ఆవరణలో బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించినారు.

వ నెం	బ్రాంచి పేరు	ఖాతాదారు పేరు	అప్పుఖాతా నెం	బంగారు బరువు	బంగారు ఆభరణముల వివరములు గ్రాములలో	తీసుకున్న అప్పు మొత్తం రూ.లలో	నిలచి ఉన్న అప్పుమొత్తం రూ.లలో
1	కోరుకొండ	శెట్టి సత్యనారాయణ S/o మల్లిఖార్జునరావు	308000110097	17.30	Chain-1, Rings-2	54000	59519
2	కోరుకొండ	మటిరెడ్డి శ్రీనివాసరావు	308001494389	27.00	Sada Kadiyam-1	110000	125867
3	కోరుకొండ	మటిరెడ్డి శ్రీనివాసరావు	308001697334	98.00	Bangles-6, Stone Necklace-1, Sada Haram-1	400000	455486
4	పెద్దపూడి	ముదునూరి దుర్గాప్రసాద్	308001000367	18.00	Chain-1, Rings-2	62700	74832
5	ప్రత్తిపాడు	కట్టా రాజబాబు	806010339886	56.60	Rijng-2, Nallapusalu-2	135000	169848
6	ప్రత్తిపాడు	కట్టా రాజబాబు	308000962814	63.80	Chain-1, Bracelet-1	238000	284946
7	ప్రత్తిపాడు	కట్టా రాజబాబు	308001002434	200.80	Haram-1, Vanky-1 Nallapusalu-1, Chain-1, Bracelet-1, Rings-2, Ear Rings-2	613000	746420
		Total				1612700	1916918

షరతులు: 1) వేలములో బంగారు నగలు 'ఎలా ఉన్నవి అలా' అనే షరతు పై నిర్వహించబడును. 2) వేలములో పాల్గొనుటకు ఆసక్తి గల అభ్యర్థులు రూ.5000/- (అక్షరాల అయిదు వేల రూపాయలు మాత్రము) ధరావత్తు సొమ్మును బ్యాంకు నందు చెల్లించవలెను. [illegible]

ప్రదేశము: కాకినాడ
తేది:08-03-2025
సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, కాకినాడ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

GOLD FINANCE

● బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా ద్వారా విడిపించి అధిక ధరకు కొనబడును.
(స్పాట్ క్యాష్) సంప్రదించండి: 88024 89999
AJB-209309

4 Lines CLASSIFIED Rs.230/- Only

బస్సు డ్రైవర్ మృతదేహం అప్పగింత

ఏలూరు క్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బస్సు ప్రమాదంలో మృతిచెందిన డ్రైవర్ మృతదేహానికి శుక్రవారం ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. శ్రీకాకుళం జిల్లా ములగవలస గ్రామానికి చెందిన ముంగంటి మధుసూధనరావు (38) 10 ఏళ్ల నుంచి కాకినాడలో ఉంటూ రమణా ట్రావెల్స్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఏలూరు సమీపంలోని మెయిన్‌బైపాస్ చొదిమెళ్ళ వద్ద హైవే మధ్యలో పంచర్ అయి ఆగిపోయిన సిమెంటు లారీని రమణ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తూ ఈనెల 6న వేకువజామున ఢీ కొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మధుసూధనరావు, మరో ముగ్గురు ప్రయాణికులు మరణించారు. మృతుడి ఆచూకీ గురువారం గుర్తించారు. బంధువులు శుక్రవారం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఏలూరు రూరల్ ఎస్ఐ సీదుర్గాప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ జీవరత్నం పోస్టుమార్టం జరిపించి బంధువులకు అప్పగించారు.

కాకినాడలో ఏడు పరిశ్రమలకు నోటీసులు

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఏడు పరిశ్రమలు వాటి నీటి వినియోగ చార్జీలు 2019 నుంచి నేటి వరకు సుమారు 87 కోట్ల 21లక్షల 91వేల రూపాయలు బకాయి ఉన్నందున వాటికి నోటీసులు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న నాగార్జున ఫెర్టిలైజర్స్, కాకినాడ సీపోర్ట్, జీఎంఆర్ ఎనర్జీ లిమిటెడ్, ఎంవీ శశిధర్ అండ్ కో, అశోక ఎంటర్‌ప్రైజెస్, అంజనీ ఏజెన్సీస్, అన్నపూర్ణ మైరెన్స్ నుంచి సుమారు రూ.87కోట్ల 21లక్షల 91వేలు నీటి వినియోగ బకాయిలు తక్షణం చెల్లించాలని నోటీసులు జారీ చేశామని స్పందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

కరాటే పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస

ధవళేశ్వరం, మార్చి7(ఆంధ్రజ్యోతి): జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఆలిండియా కరాటే-2 ఛాంపియన్ షిప్-2025 పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను శుక్రవారం కలెక్టర్ పి.ప్రశాంతి తన ఛాంబర్‌లో అభినందించారు. చిలకలూరిపేటలో నిర్వహించిన ఈ పోటీల్లో కరాటే మాస్టర్ పి.అరుణ్‌కుమార్, కోచ్ పి.సుధీర్‌కుమార్ శిక్షణలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, లాసాలైట్ విద్యానిలయం, సునంద స్కూల్, సెవెన్త్ డే, వీవీఎం స్కూల్ విద్యార్థులు కటాస్ విభాగంలో అండర్-10,12,14,17 విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విజేతలతోపాటు శిక్షణ ఇచ్చిన వారిని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ జీవీవీ శర్మ, లాసాలైట్ స్కూల్ కరస్పాండెంట్ జీన్ ఫ్రాన్సిస్, సెవెన్త్ డే స్కూల్ ప్రిన్సిపాల్ ప్రిస్కిల్లా, సునంద స్కూల్ హెచ్ఎం రమేష్ పాల్గొన్నారు.

'కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేయాలి'

దివాన్‌చెరువు, మార్చి7 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీలకు సంబంధించి కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్, కార్యదర్శి త్రిమూర్తులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను వారు కలసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు 10లక్షలకు పైగా ఉన్నారన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను రద్దు చేసి ఏ విశ్వవిద్యాలయానికి ఆ విశ్వవిద్యాలయం స్వ యం ప్రతిపత్తిని కలిగేలా చూడాలని, నన్నయ వర్సిటీకి యూజీసీ గ్రాట్లు మంజూరయ్యే విధంగా ఉన్నత విద్య మండలితో చర్చలు జరపాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.లక్ష్మణ్, వై.శ్రీను, కె.చిన్న, ఎం.వినోద్ పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కులను సాధించుకోవాలి

రంగంపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పోరాటాలతోనే మహిళలు తమ హక్కులను సాధించుకోవాలని ఏపీఆర్‌సీఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని సింగంపల్లిలో పీవోడబ్ల్యు ఆధ్వర్యంలో మహిళలు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీవిముక్తి జిల్లా నాయకులు నర్లా లక్ష్మీదేవి అధ్యక్షతన సీపీ రెడ్డి నగర్‌లో సభ నిర్వహించారు.

24, 25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 24, 25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేయనున్నారని బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘం (యూఎఫ్‌బీయూ) కన్వీనర్ ఎన్.లక్ష్మీపతిరావు, నాయకులు శేషకుమార్, పాపారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక యూకో బ్యాంకు ఎదుట బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిమాండ్లు నెరవేర్చాలని, లేకుంటే సమ్మె తప్పదన్నారు.

నేడు మహిళా దినోత్సవం

కోరుకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఉదయం 9నుంచి 12గంటల వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించనున్నట్టు మండల విద్యాశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. మండలంలో మహిళా ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పేర్కొంది.

ఆత్మస్థైర్యంతో సవాళ్లను ఎదుర్కోవాలి

» ప్రముఖ వైద్యురాలు డాక్టర్ దివ్య

» పలుచోట్ల మహిళా దినోత్సవ కార్యక్రమాలు



పాలచర్లలోని బీవీసీ కళాశాలలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న వైస్ ప్రెసిడెంట్ కనకదుర్గ

దివాన్‌చెరువు, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆత్మస్థైర్యంతో సవాళ్లను ఎదుర్కోవాలని, అన్నిరంగాల్లో ముందడుగు వేయాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ బుర్రా దివ్యసునీతారాజ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాలచర్లలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం చైర్మన్ బోనం కృష్ణసతీష్ అధ్యక్షతన మహిళా సాధికారికత-ఎదుర్కొనే సవాళ్లు అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. దీనికి దివ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ బోనం కనకదుర్గ మాట్లాడుతూ మహిళావిద్య, ఉద్యోగం దేశ ముఖ చిత్రాన్ని మార్చగలదని, అసమానతలను తొలగిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయం సహాయాచార్యులు ఎం.గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ టీవీ జనార్దనరావు, సైకాలజిస్ట్ డాక్టర్ ఆశ్లేష ఎడ్ల, కోఆర్డినేటర్ ఎస్.కోటేశ్వరి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దివాన్‌చెరువులోని వీజే ఫార్మసీ కళాశాలలో లైంగిక, పునరుత్పత్తి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జి.మంగాదేవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళల్లో ఆరోగ్య సమస్యలు, ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ నేటి సమాజంలో ఎందరో మహిళలు పలు రంగాల్లో రాణిస్తున్నారని, అటువంటి వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వీవీ జగన్మోహనరెడ్డి, చైర్‌పర్సన్ ఎన్.శకుంతల, వైస్‌చైర్‌పర్సన్ ఎన్.తులసీ అపూర్వ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజానగరం: గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జీజీయూ)లో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు. డీన్ ఎస్.లీలావతి మాట్లాడుతూ చరిత్ర మార్చిన దిగ్గజ మహిళలను గుర్తుచేసుకోవడం ద్వారా ఏదైనా సాధ్యమేనని కొత్తతరాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడుతుందన్నారు.

రాజమహేంద్రవరం కల్చరల్: రాజమండ్రి ఎల్ఐసీ మహిళా ఉద్యోగులు పలు వితరణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కన్వీనర్ ఆర్‌శిరీష తెలిపారు. జాంపేటలో బాలికల వసతిగృహం, దేవిచౌక్‌లో వసతిగృహంలో విద్యార్థినులకు, గౌతమీ జీవకారుణ్య సంఘంలో వృద్ధులకు, జియోన్ అంధ పాఠశాలలో పిల్లలకు అవసరమైన రూ.40 వేలు విలువైన సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమాలు చేపట్టిన ఆర్‌శిరీష, శ్రావణ శ్రీదేవి, దుర్గ, రామలక్ష్మి, ప్రమద్వర, పీబీ రాజ్యం, రమాదేవిలను యూనియన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌జే మాథ్యూస్, ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ అభినందించారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళా రక్షక్ టీంను ప్రిన్సిపాల్ సీహెచ్ ఫణికుమార్, బీహెచ్ రమాదేవి సత్కరించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్,యూత్ రెడ్‌క్రాస్ వలంటీర్లు, కోఆర్డినేటర్ జీవీఎస్ నాగేశ్వరరావు, కె.మహేశ్వరి, పి.సాయి పాల్గొన్నారు.

రూ.3 కోట్ల అభివృద్ధి పనులు

కడియం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కూటమి అధికారంలోకి వచ్చాక మండలంలో సుమారు రూ.3 కోట్ల మేర సీసీ రోడ్లు నిర్మాణం జరిగాయి.కాగా ఇప్పటికే పలు సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని, మిగిలిన అభివృద్ధి పనులు కూడా త్వరలో పూర్తయ్యేలా ఎమ్మెల్యే గోరంట్ల చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ మండలాధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్ అన్నారు. పుష్కరాల నాటికి మండలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు.

పోషకాహారం పంపిణీ

అనపర్తి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని పీరా రామచంద్రపురంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు శుక్రవారం పోషకాహారం పంపిణీ చేశారు. దీనికి బీజేపీ మండలాధ్యక్షుడు బులిరెడ్డి విచ్చేసి పౌష్టికాహార కిట్లు, ఆకుకూరలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుజాత, ఏఎన్ఎమ్ శ్రీదేవి పాల్గొన్నారు.

జీఎస్ఎల్ నర్సింగ్ కళాశాలకు నాక్ బి+ గ్రేడ్

రాజానగరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి):రాజానగరంలోని జీఎస్ఎల్ నర్సింగ్ కళాశాల ప్రతిష్టాత్మకమైన నాక్ బి+ గ్రేడ్ సాధించినట్టు జీఎస్ఎల్ సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జీఎస్ఎల్ సంస్థల ఎండీ గన్ని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పెన్నుల పంపిణీ

బిక్కవోలు, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కొంకుదురు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకులు చింతా సుబ్బారెడ్డి, కర్రి సాంబశివ శుక్రవారం ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం మల్లిపూడి శ్రీనివాస్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పంటలకు నీరందేలా కృషి చేస్తా

» జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

» సూరంపాలెం, భూపతిపాలెం ప్రాజెక్టుల్లో నీటి నిల్వల పరిశీలన



సూరంపాలెం ప్రాజెక్టులో నీటి నిల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

గోకవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ప్రాజెక్టుకు చెందిన ప్రధాన కాల్వల ద్వారా నీటిని పారించి దాళ్వా పంటను సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. నీటి ఎద్దడితో వెలవెలబోతున్న సూరంపాలెం ప్రాజెక్టును శుక్రవారం ఆయన పరిశీలించారు. మండలంలో పలు గ్రామాల్లో పండిస్తున్న వరి, మొక్కజొన్న పంటలకు సాగునీరందక ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈ విషయాన్ని సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, టీడీపీ నాయకుడు అడపా భరత్ ఎమ్మెల్యే నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన హుటాహుటీన ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులో నీటి నిల్వలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు నీరు చేరే మార్గాలపై వారితో చర్చించారు. సూరంపాలెం ప్రాజెక్టుకు 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న భూపతిపాలెం ప్రాజెక్టు నుంచి నీరొచ్చే అవకాశం ఉందని తెలియజేయడంతో ఆ ప్రాజెక్టును కూడా సందర్శించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం ప్రాజెక్టు నుంచి సూరంపాలెం ప్రాజెక్టుకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటానన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సాగునీటి కొరతను తీరుస్తానన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను రక్షించుకునేందుకు కాలువల్లో పూడికతీత పనులను చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, గాజింగం సత్తిబాబు, అడపా వెంకట్రావు, నాగం వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

ఏటిగట్టు రోడ్డును అభివృద్ధి చేయాలి

బీజేపీ ఇన్‌చార్జి వీరన్నచౌదరి

సీతానగరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం-పురుషోత్తపట్నం ఏటిగట్టు రోడ్డును అభివృద్ధి చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుకొండ వీరన్నచౌదరి ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన స్థానిక వెలంపేటలోని ధనమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సీతానగరం-రాజమహేంద్రవరం రోడ్డుకు ప్రత్యామ్నాయంగా ఏటిగట్టు రోడ్డు అభివృద్ధి చేయడం వల్ల సీతానగరం మండలం పర్యాటక కేంద్రగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు మండలంలోని వివిధ గోదావరి ర్యాంపులకు స్నానాలకు వచ్చే యాత్రికులకు సదుపాయంగా ఉండడమే కాకుండా రద్దీని తగ్గించుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షురాలు రా పాక వెంకటలక్ష్మి, మద్దాల కొండలరావు, జనసేన వీరమహిళలు పాల్గొన్నారు.

నాపై అక్కసు తప్ప నగరంపై బాధ్యత లేదు

భరత్‌రామ్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రజలు అత్యధిక మెజార్టీతో తనకు పట్టం కట్టారే అక్కసుతోనే మాజీ ఎంపీ భరత్ రామ్ రగులుతున్నాడు తప్ప అతనికి రాజమహేంద్రవరంపై ఎంత మాత్రం బాధ్యత లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చేయకూడని తప్పులన్ని చేసి ఇప్పుడు వాటిని మాకు ఆపాదించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటాన్నారు. మీ నాయకుడ్ని ప్రజలు ఛీకొట్టిన ఇంకా ప్రతిపక్ష హోదా అడుగుతుంటే జనం చూసి నవ్వుకుంటున్నారన్నారు. భరత్ నగరంలో కనీసం వార్డు సమస్యలపై కూడా పూర్తిస్థాయిలో అవగాహన లేకుండా పారాచ్యూట్ లీడర్‌గా ఉన్నాడని విమర్శించారు. ప్రజా సమస్యల పట్ల, నగర అభివృద్ధి పైనా బాధ్యత లేకుండా కేవలం తనకు అంటుకున్న బురదను మాకు అంటించాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు.

స్థానిక రెహమత్ నగర్ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వాసు హాజరయ్యారు. ముస్లింతో కలిసి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని ఇమామ్, మౌజాన్‌లకు ఇచ్చే గౌరవవేతనం కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. త్వరలో వక్ఫ్‌బోర్డు కమిటీలు వేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

కోరుకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జనసేన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమన్వయ ఆత్మీయ సమావేశం స్థానిక ఆదిత్య ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రాడలో ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

చెత్త ప్రాసెసింగ్ యంత్రాలను సక్రమంగా వినియోగించాలి: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డులో ఉన్న తడి, పొడి చెత్త ప్రోసెస్ చేసే యంత్రాలను సక్రమంగా వినియోగించుకోవాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. శుక్రవారం నగరంలో డంపింగ్ యార్డులో ప్రోసెసింగ్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ మదింపు బృందాలు రాబోతున్నందున యంత్రాల వినియోగం పక్కాగా జరగాలన్నారు. అనంతరం స్థానిక దిశ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారిని పరిశీలించి బీటీ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తదుపరి శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో శనివారం జరిగే మహిళాదినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.

ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణం పెంచాలి: కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్ మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం ప్రతి ఏడాది పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం వ్యవసాయ, హార్టీకల్చర్ అధికారులతో 2024-25 లక్ష్యసాధన, 2025-26 లక్ష్యాలపై యూనిట్ ఇన్‌చార్జిల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకృతి సాగు విస్తీర్ణం 30,641 మంది రైతులు 46వేల ఎకరాల లక్ష్యం నిర్దేశించగా 37,844 మంది రైతుల ద్వారా 44,200 ఎకరాల్లో సాగుచేసినట్టు చెప్పారు. రాబోయే సమావేశం నాటికి ఖరీఫ్, రబీ, 2025-26 ఈ క్రాప్ డేటా వివరాలు ఎంత మేరకు కన్వర్షన్ చేయడంపై నివేదికలో పేర్కొనాలని ఆదేశించారు. హార్టీకల్చర్ అధికారులకు నేచురల్ ఫార్మింగ్‌పై లక్ష్యాలు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రీ మాన్‌సూన్ డ్రై సోనింగ్ కింద 47,600 ఎకరాలు, హార్టీకల్చర్‌లో 10వేల ఎకరాలు సాగు విస్తీర్ణం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు తెలిపారు.

సొమ్ములు చెల్లించని ఇద్దరిపై కేసు

అనపర్తి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): పీరా రామచంద్రపురంలోని శ్రీచక్ర ఆయిల్ మిల్ అధినేతలను మోసగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు. భీమవరానికి చెందిన తోట పెద్దిరాజులు, సతీష్‌లకు శ్రీచక్ర ఆయిల్ మిల్ ఎండీ చింతా గోపీకృష్ణారెడ్డి వద్ద రూ.46.67లక్షల విలువైన 275 టన్నుల డీవోబీని సరఫరా చేశారు. నాటి నుంచి సొమ్ములు చెల్లించకపోవడంతో ఫ్యాక్టరీ యజమానులు పోలీసులను ఆశ్రయించగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
నేటి సమాజంలో ప్రతి మహిళా ఒక "చైతన్య శక్తి" గా ఎదగాలని ఆకాంక్షిస్తూ...
జి. సునీత
ఎ.పి.ఎం
రాజానగరం మండల మహిళా సమాఖ్య

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

కోసూరి చండీప్రియ
రాజమండ్రి నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు
9వ వార్డు మాజీ కార్పొరేటర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
నేటి సమాజంలో ప్రతి మహిళా ఒక "చైతన్య శక్తి" గా ఎదగాలని ఆకాంక్షిస్తూ...
మీ శ్రేయోభిలాషి

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, దేచర్ల గ్రామము, సర్వే నెం.85, 85/1, 86, 63/1256, 63/1263, 1264, 1265, 1266 లోని 4.334 హెక్టార్ల ప్రాంతంలో మెస్సర్స్ శ్రీ కనకదుర్గ స్టోన్ క్రషర్స్ వారి సాధారణ భూమి, రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ లీజ్ ఏరియా కొరకు ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా : మెస్సర్స్ శ్రీ కనకదుర్గ స్టోన్ క్రషర్స్, డి.నెం. 3-70, వీరబ్రహ్మం వీధి, ఐ పంగిడి గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా - 534342.
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం: సర్వే నెం.85, 85/1, 86, 63/1256, 63/1263, 1264, 1265, 1266 దేచర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా. విస్తీర్ణం : 4.334 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీ పి. సత్యనారాయణ, ప్రొప్రైటర్ మొబైల్ నెం.: 9346823377 చిరునామా : శ్రీ పి. సత్యనారాయణ, ప్రొప్రైటర్ డి.నెం. 3-70, వీరబ్రహ్మం వీధి, ఐ పంగిడి గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా - 534342.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.90.0 లక్షలు (అక్షరాల తొంభై లక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ సంవత్సరానికి 40,000 క్యూబిక్ మీటర్లు. గ్రావెల్ మరియు సాధారణ భూమి సంవత్సరానికి 15,000 క్యూబిక్ మీటర్లు.
6. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం: తేది : 11-04-2025 సమయం : మధ్యాహ్నం 12:00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత స్థలానికి దగ్గరలో దేచెర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) డిప్యూటి డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం(ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ.
e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) జిల్లా రెవిన్యూ అధికారి వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రెటరీ వారి కార్యాలయం, దేచర్ల గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
j) పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.
ప్రదేశం : కాకినాడ
తేది : 07-03-2025
సం/- పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా తూర్పు గోదావరిజిల్లా, కొవ్వూరు మండలం, దేచెర్ల గ్రామము, సర్వే నెం.4/2 లోని 1.121 హెక్టర్ల ప్రాంతంలోని మెస్సర్స్ వరలక్ష్మి గ్రానైట్ & మెటల్స్ వారి రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ లీజ్ ఏరియా కొరకు ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా : మెస్సర్స్ వరలక్ష్మి గ్రానైట్ & మెటల్స్, డోర్ నెం.5-17, చెరుకుమిల్లి రోడ్, దుద్దుకూరు గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా-534313.
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం: సర్వే నెం.4/2, దేచెర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా. విస్తీర్ణం : 1.121 హెక్టర్లు
3. సంప్రదించవలసిన అధికృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీమతి కె. వరలక్ష్మి, ప్రొప్రైటర్ మొబైల్ నెం.: 9701624700 చిరునామా : శ్రీమతి కె. వరలక్ష్మి, ప్రొప్రైటర్, డి.నెం.5-17, చెరుకుమిల్లి రోడ్, దుద్దుకూరు గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.40.0 లక్షలు (అక్షరాల నలభై లక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : రోడ్ మెటల్ మరియు బ్లాస్ట్ రఫ్ స్టోన్/ బండరాళ్లు- సంవత్సరానికి 31,500 క్యూబిక్ మీటర్లు మరియు ముర్రం, గ్రావెల్, సాధారణ భూమి- సంవత్సరానికి 13,500 క్యూబిక్ మీటర్లు.
6. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం: తేది : 15-04-2025 సమయం : ఉదయం 10:00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత స్థలానికి దగ్గరలో దేచెర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) డిప్యూటి డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం(ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ.
e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) రెవిన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రెటరీ వారి కార్యాలయం, దేచెర్ల గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.
ప్రదేశం : కాకినాడ
తేది : 07-03-2025
సం/- పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, దుద్దుకూరు గ్రామము, సర్వే నెం.304/1 బి (1.75 ఎకరముల యొక్క ఓ/ఈ) మరియు సర్వే నెం.302/1 (2.84 ఎకరముల యొక్క ఓ/ఈ) హెక్టర్ల ప్రాంతంలోని మెస్సర్స్ శ్రీ బాలాజి స్టోన్ క్రషర్స్ వారి రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ లీజ్ ఏరియా కొరకు ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా : మెస్సర్స్ శ్రీ బాలాజి స్టోన్ క్రషర్స్, డోర్ నెం. 74-4-13, ప్రకాష్ నగర్, న్యూ లేడీస్ క్లబ్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా.
2. ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం: సర్వే నెం.304/1బి (1.75 ఎకరముల యొక్క ఓ/ఈ), మరియు సర్వే నెం.302/1 (2.84 ఎకరముల యొక్క ఓ/ఈ) దుద్దుకూరు గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. విస్తీర్ణం : 1.858 హెక్టర్లు
3. సంప్రదించవలసిన అధికృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.: శ్రీమతి మంతెన వెంకట విశాలాక్షి, మేనేజింగ్ పార్ట్‌నర్ మొబైల్ నెం.: 7416121274 చిరునామా : శ్రీమతి ఎం. వెంకట విశాలాక్షి, మేనేజింగ్ పార్టనర్, డి.నెం.74-4-13, ప్రకాష్‌నగర్, న్యూ లేడీస్ క్లబ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.40.0 లక్షలు (అక్షరాల నలభై లక్షల రూపాయలు మాత్రమే)
5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం : రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ సంవత్సరానికి 31,500 క్యూబిక్ మీటర్లు మరియు మొర్రం/ గ్రావెల్ / ఆర్డినరీ ఎర్త్ సంవత్సరానికి 13,500 క్యూబిక్ మీటర్లు.
6. ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం: తేది : 09-04-2025 సమయం : మధ్యాహ్నం 3:00 గం॥లకు ప్రదేశం: ప్రతిపాదిత స్థలానికి దగ్గరలో దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
7. ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) డిప్యూటి డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం(ఐఆర్ఓ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ.
e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) జిల్లా రెవిన్యూ అధికారి వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రెటరీ వారి కార్యాలయం, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
j) పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.
ప్రదేశం : కాకినాడ
తేది : 07-03-2025
సం/- పర్యావరణ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

జయహో మహిళ

రాజమహేంద్రవరం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ మనదేనని, ఆత్మ విశ్వాసంతో ఉంటూ అభివృద్ధిలోకి రావాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత పిలుపు నిచ్చారు. జయహో మహిళ అనే నినాదాలతో పింక్ బెలూన్లను గాల్లోకి వదిలారు. మహిళల భద్రత కోసం పనిచేస్తున్న హెల్ప్‌లైన్ నెంబర్లతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సమస్య వచ్చినప్పుడు స్పందించడానికి చాలా శాఖలు ఉన్నాయని వాటి పై చైతన్యం రావాలన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లు ప్రతి ఇంట్లో ఉండాలనే ఉద్దేశంతో ఓ గోడ పత్రికను రూపొందించామన్నారు.ఆ గోడ పత్రికను ప్రతి ఇంటికీ అందజేస్తామన్నారు. జిల్లాలోని అధికారులు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని చైల్డ్ ఫ్రెండ్లీ, ఉమెన్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామరు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి, డీఎస్పీ భవ్య కిషోర్ పాల్గొన్నారు.



జయహో మహిళా ర్యాలీలో ఉమ్మడి జిల్లా జడ్జి సునీత, కలెక్టర్ ప్రశాంతి తదితరులు.. పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీజే, కలెక్టర్

ఇంతి..తై!

వీళ్లు నేటి మహిళలు..
మాకు మేమే సాటి.. మాకు
లేదు పోటీ అంటున్నారు..
ఒకనాడు గడప దాటి బయటకు రాని మహిళను చూశాం.. మరి నేడు కష్టాలు రాని.. కన్నీళ్లు రాని.. ఏదైనా కాని..ఎదురీది రానీ.. ఓడిపోవొద్దు.. రాజీపడొద్దు.. నిద్రే నీకొద్దు.. నింగే నీ హద్దు.. గెలుపు పొందు వరకు అలుపు లేదు మనకు అంటూ ఒక్కో అడుగు వేసుకుంటూ విజయంవైపు దూసుకెళుతున్నారు.. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు.. మహిళలు మహారాణులు అంటూ కీర్తించబడుతున్నారు.. తూర్పుగోదావరి జిల్లాలోనే చూస్తే 'ఆమె'లేని రంగం ఉందా.. నడిపించని సైన్యం ఉందా.. అటు రెవెన్యూ.. ఇటూ పోలీస్.. ఎక్కడ చూసినా ఎటు చూసినా ఆమెదే పైచేయి.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అటువంటి ఆదర్శమహిళలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

లోపలి పేజీల్లో..



కల్తీ..పాలు!



చిక్కదనం కోసం పాలలో కలిపేస్తున్నారిలా..

బెంజాయిక్ యాసిడ్ డబ్బా

పెరుగు తిన్నా... పాలు తాగినా.. అనారోగ్యం పాలే..

తాగే పాలు కల్తీ.. వాడే బెల్లం కల్తీ.. తినే నెయ్యి కల్తీ.. చివరకు కూరలో వేసుకునే కారం.. పసుపూ కల్తీనే.. ఇలా ఒక్కటేంటి..ఎందెందు వెతికినా అందందే కల్తీ.. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అనేక నకిలీ ఆహార పదార్థాల తయారీకి అడ్డాగా మారుతోంది.. గతంలో అనపర్తిలో నకిలీ టీపొడి వ్యవహారం సంచలనం సృష్టించగా.. ఆ తర్వాత తునిలో పశువుల ఎముకలతో తయారు చేసే కల్తీ నూనె బయటపడింది.. ఇప్పుడేమో కాకినాడలో జనం నిత్యం తాగి, తినే పాలు, పెరుగులోను భారీగా కల్తీ వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపారి ఏకంగా రసాయనాలను కలిపిస్తూ పట్టుబడ్డ వైనం అందరినీ నివ్వెరపోయేలా చేస్తోంది. అసలు బయట ఏం కొనాలో..ఏం తినాలో తెలియని పరిస్థితి దాపురించింది. ఆహార కల్తీ దందా తల్చు కుంటేనే ఒళ్లు జలదరిస్తోంది. - కాకినాడ/ఆంధ్రజ్యోతి

- పెరిగిపోతున్న ఆహారకల్తీ
- గతేడాది 444 కేసులు నమోదు
- కాకినాడలో కల్తీ పాలు,పెరుగు
- తాజాగా ఉండేలా రసాయనాలు
- బెంజాయిక్ యాసిడ్, స్ప్రే డ్రైయింగ్ పౌడర్ మిక్సింగ్
- ఉమ్మడి జిల్లాలో పాల దుకాణాలు
- జనం అనారోగ్యం పాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కల్తీ ఆహారం కలకలం రేపుతోంది. తినే ప్రతి పదార్థంలోనూ ఏదో ఒక మూల కల్తీ జాడ కనిపిస్తోంది. రోజూ ఏదోక చోట ఈ కల్తీ ఆహారపదార్థాల గుట్టు వెలుగులోకి వస్తోంది. శుక్రవారం కాకినాడ ప్రతాప్ నగర్ వినాయకుడి గుడి సమీపంలోని శ్రీ సాయి శ్రీనివాసా మిల్క్ పార్లర్‌లో కల్తీ పాల వ్యవహారం బయటపడడం సర్వత్రా కలకలం రేపుతోంది. నిత్యం జనం పాలు,పెరుగు బయటే కొనుగోలు చేస్తారు. కొందరు వ్యాపారులు స్వచ్ఛమైన ఆవుపాలు, గేదెపాలు అంటూ కల్తీ పాలను అంటగుతున్నారు. రోజుల తరబడి నిల్వ ఉండిపోయిన పాలకు వ్యాపారులు రకరకాల రసాయనాలు కలిపి జనానికి అంట గడుతున్నారు. వాస్తవానికి బెంజాయిక్ యాసిడ్‌ను పెర్‌ఫ్యూమ్‌లు, ఇతర సౌందర్య సాధనాలు, పండ్లు, జామ్‌లు, జెల్లీలు, ఐస్‌క్రీంలు ఎక్కువ రోజులు వాసనతోపాటు నిల్వ ఉండేందుకు వినియోగిస్తారు. అలాంటిది పాలు, పెరుగులో వినియోగించడంతో ఏస్థాయిలో కల్తీకి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర పట్టణాలు, నగరాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ స్వచ్ఛమైన పాల పేరుతో ఈ యాసిడ్‌లను యథేచ్ఛగా వినియోగించేస్తున్నారు. జనం కల్తీని పసిగట్టలేక కొనుగోలు చేస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. అధికారుల తనిఖీలు లేకపోవడంతో పాల దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తాజా పాలు పేరుతో ఎక్కడికక్కడ ఈ వ్యాపారం ఉమ్మడి జిల్లాలో లక్షల్లో టర్నోవర్ జరుగుతోంది.

అడ్డూ..అదుపూ లేదంతే..

ఉమ్మడి జిల్లాలో కల్తీ ఆహారం విపరీతంగా పెరిగిపోతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కాకినాడ జిల్లా ఆహార కల్తీ నియంత్రణ అధికారులు 195 శాంపిల్స్ సేకరించారు. తూర్పుగోదావరి జిల్లాలో గడచిన ఏడాదిలో 139, కోనసీమ జిల్లాలో 110 శాంపిళ్లు సేకరించారు. ఇలా శాంపిళ్లు తీశారంటేనే ఆహార కల్తీ అనుమానం అన్నమాట. ఇలా ఎక్కడికక్కడ ఉమ్మడి జిల్లాల ఈ కల్తీ రకరకాల రూపంలో జనం ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. హోటళ్లు, రెస్టారెంట్లలోను ఇటీవల కల్తీ మరింత పెరిగిపోయింది. ఇటీవల కాకినాడలో సుబ్బయ్య హోటళ్లలోను ఈ తరహా ఘోరాలు బయటపడ్డాయి. మరో పక్క ఉమ్మడి జిల్లాలో ఫాస్ట్‌ఫుడ్ బిజినెస్ పెరిగింది. స్ప్రే డ్రైయింగ్ పౌడర్, టేస్టింగ్ సాల్ట్ విచ్చలవిడిగా వినియో గిస్తున్నారు. రకరకాల రసాయనాలను కలుపుతూ ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఆహార నియంత్రణ డివిజన్ అధికారి సుబ్బారావు ఈ దాడుల గురించి ప్రస్తావిస్తూ జనం ఆరోగ్యంతో కొందరు వ్యాపారులు ఆడుకుంటున్నారన్నారు.



తినే.. ప్రతీది కలుషితమే..

తినే ప్రతి పదార్థం కలుషితమవుతోంది. చివరికి స్వచ్ఛమైన పాలను వదలడంలేదు. పాలు ఎక్కడ కొంటున్నాం.. అంత తాజాగా ఎలా ఉంటున్నాయి వంటి విషయాలను గమనించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తేడాలు గమనిస్తే వెంటనే ఆహార నియంత్రణ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఆహార పదార్థాలు నాసిరకం అని తేలితే జేసీ కోర్టులో జరిమానాలు విధిస్తారు. ఈ కేసుల్లో రూ.10 వేల నుంచి రూ.మూడు లక్షల వరకు జరిమానాలు విధించే అవకాశం ఉంది. **- శ్రీనివాసరావు, ఆహార నియంత్రణ జిల్లా అధికారి, కాకినాడ**

బెంజాయిక్ యాసిడ్ వాడితే..

బెంజాయిక్ యాసిడ్ వాడకూడని వస్తువుల్లో వాడడం నేరం కింద లెక్కే. కానీ అడ్డగోలుగా జరిగిపోతున్నాయి. వాస్తవానికి పాలు, పెరుగులో ఇవి వాడడం వల్ల చర్మం, కళ్ల దురద, దగ్గు, నీరసం, శ్వాససంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ప్రధానంగా వయసు మీద పడినవారిపై మరింత ప్రభావం చూపుతాయి.

గతంలో కల్తీ కేసులు ఇలా..

- మూడేళ్ల కిందట అనపర్తి మండలం దుప్పలపూడిలోని భారీ నకిలీ టీ పొడి రాకెట్ బట్టబయలైంది. ఎర్రమట్టి, వాషింగ్ పౌడర్, జీడి పిక్కల తొక్కలు వినియోగించి వీటిని తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు.
- మూడున్నరేళ్ల కిందట తునిలో పశు కళేబరాలు, ఎముకల నుంచి నకిలీ నూనె తయారు చేస్తున్న ముఠా పట్టుకున్నారు.
- గొల్లప్రోలులో గతేడాది ఒక షాపులో కారం పరిశీలించి సురక్షితం కాదని తేల్చి విక్రయదారులపై కేసు నమోదు చేశారు.
- పెద్దాపురంలో ఓ కంపెనీ గోలీసోడాలు నాసిరకంగా ఉండడంతో జరిమానా వేశారు.
- ఏలేశ్వరం, తాళ్లరేవులలో బెల్లం తయారీలో సల్ఫర్ కలపడంపై కేసులు పెట్టి జేసీ కోర్టులో జరిమానాలు విధించారు.
- అన్నవరంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నాణ్యతగా లేకపోవడం, ఓ హోటల్‌లో చికెన్ వింగ్స్ తయారీలో ఫుడ్ కలర్ వినియోగం గుర్తించారు. తుని, తేటగుంటలలో కూడా రంగులు కలిపిన చికెన్ విక్రయించడంపై కేసులు నమోదు చేశారు.
- రౌతులపూడి మండలం, తాళ్లరేవు మండలంలో తాగునీటి కలుషితంపై వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు చేసి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు జరిమానాలు విధించారు.
- కాకినాడ రూరల్ మండలం చీడిగలోని ద్వారకా అపార్ట్‌మెంట్స్‌లో కల్తీ పాలు విక్రయించిన విక్రయదారుడికి రూ.10 వేలు జరిమానా వేశారు. కాకినాడ ప్రతాప్‌నగర్, గాంధీనగర్ వెంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా ఉన్న అన్నపూర్ణ మిల్క్స్‌పై దాడిచేసి పాలు, పెరుగులో రసాయనాలు కలుపుతున్నట్టు గుర్తించి జరిమానాలు వేశారు.
- కాకినాడలో సత్తిబాబు కోడిపలావ్‌లో ఆయిల్ కలిపిన నెయ్యి వినియోగం, రంగు కలిపిన చికెన్ పకోడి విక్రయించడంతో రూ.పది వేల జరిమానా విధించారు.



తయారైన తాజా పాలు

కాకినాడలో కల్తీ పాలను పట్టేశారు!

కాకినాడ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : కల్తీ పాలను తయారు చేస్తున్న ఓ మిల్క్ పార్లర్‌పై ఆహార నియంత్రణ అధికారులు శుక్రవారం దాడి చేశారు. కాకినాడ ప్రతాప్ నగర్ వినాయకుడి గుడి సమీపంలో ఉన్న శ్రీసాయి శ్రీనివాసా మిల్క్ పార్లర్‌లో కల్తీ పాలు విక్రయిస్తున్నారని ఆహార నియంత్రణ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో కాకినాడ డివిజన్ అధికారి సుబ్బారావు తనిఖీ చేశారు. అక్కడ పాలు, పెరుగు తాజాగా ఉండేందుకు రసాయనాలు కలుపుతున్నట్టుగా అనుమానిస్తూ శాంపిల్స్ సేకరించారు. పాలు తాజాగా, చిక్కగా ఉండేందుకు కలిపే బెంజాయిక్ యాసిడ్ డబ్బా సీజ్ చేశారు. మట్టి ముంతల్లో ఉంచిన పెరుగులో స్కిమ్డ్ మిల్క్ ఫౌడర్ కలిపి విక్రయిస్తున్నట్టుగా తెలిసి.. వాటిని సీజ్ చేశారు. శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతున్నట్టు ఆహార నియంత్రణ జిల్లా అధికారి శ్రీనివాస్ తెలిపారు.



క్యూ..టమి!

ఏఎంసీ పాలకవర్గాలకు ఎదురుచూపులు

- త్వరలోనే పాలకవర్గాలు
- జిల్లాలో ఆరు ఏఎంసీలు
- సమస్యలతో సతమతం
- 64 మందికి 24 మంది సిబ్బంది
- అవుట్ సోర్సింగ్ 64 మంది
- అనపర్తి నుంచే ఆదాయం ఫుల్
- నిడదవోలుకు అతి తక్కువ
- జిల్లాలో 3 రైతు బజార్లు మూత

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

నామినేటెడ్ పదవుల వైపు లోకల్ నాయకులు ఆశగా చూస్తున్నారు..సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటనతో కూటమి నాయకులంతా క్యూకడుతున్నారు.జిల్లా మార్కెట్ కమిటీ పాలకవర్గాల్లో స్థానం సంపాదించడానికి ప్రయత్నాలు ఆరంభించారు. త్వరలో ఏఎంసీ పాలకవర్గాలను నియమిస్తామని,అభ్యర్థుల పేర్లను ప్రతిపాదించాలని ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇటీవల స్వయంగా సూచించిన సంగతి తెలిసిందే.దీంతో కూటమి శ్రేణులో సందడి మొదలైంది.జిల్లాలో ఆరు మార్కెట్ యార్డులకు ఆరు కమిటీలు నియమించాల్సి ఉంది.

తూర్పున ఆరు ఏఎంసీలు..

జిల్లాలో ఏడు నియోజకవర్గాలు ఉండగా.. ఆరు మార్కెట్ కమిటీలు ఉన్నాయి. రాజ మహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలకు ఒకటే ఉంది. అనపర్తి,రాజానగరం, కొవ్వూ రు, నిడదవోలు,గోపాలపురం నియోజవర్గాల పరిధిలో ప్రత్యేకంగా ఒక్కో కమిటీ ఉంది. అంటే జిల్లాలో ఆరుగురు మార్కెట్ కమిటీ చైర్మన్లు రాబోతున్నారు.వారితో పాటు డైరెక్టర్లను ఎన్నుకుని పాలకవర్గాలను ఏర్పాటు చేస్తారు. ఆరింటిలో కూటమి ఎలా పంచుకుంటుందో చూడాలి.సాధారణంగా టీడీపీకే ఎక్కువ ఉంటాయి.తర్వాత జనసేన, మూడో స్థానం బీజేపీకి ఉంటుంది. ఈ పదవుల కేటాయింపు ఎలా అనేదానిపై తర్జనభర్జనలు సాగుతున్నాయి

సమస్యలు తీర్చే వారేరి..

మార్కెట్ కమిటీలు చాలా కాలంగా లేకపోవడంతో జిల్లాలోని ఏఎంసీలు సమస్యలతో సతమతమవుతున్నాయి.మార్కెట్ కమిటీలు రైతులకు తోడ్పాటుగా ఉంటాయి. అయితే ప్రస్తుతం పాలకవర్గాలు లేక ఇబ్బందికరంగా మారింది.జిల్లాలో 12 చెక్ పోస్టుల ద్వారా సెస్ వసూలు చేస్తారు. ఆరు ఏఎంసీల పరిధిలో మొత్తం 128 మంది ఉద్యోగులు అవసరం. వీరిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు 64 మంది ఉంటారు. కానీ ప్రస్తుతం శాశ్వత ఉద్యోగులు కేవలం 24 మంది,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మాత్రం 64 మంది ఉన్నారు. జిల్లాలో 11 రైతు బజార్లు ఉండగా 8 మాత్రమే పనిచేస్తు న్నాయి. ఇక మొబైల్ రైతు బజారు ఉంది. అది నెలకోసారి ఓ రైతు బజారుకు మాత్రమే వెళతుంది.దానిని మూలన పడేశారు. ఇటీవల సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేపరుమిల్లు ఎదురుగా ఆర్అండ్‌బీ వాంబే గృహాల సమీపంలో ఒక రైతు బజారుకు ప్రతిపాదించారు. కడియంలో ఒకటి, ధవళేశ్వరంలో మరొకటి నిర్మించనున్నారు.ఇవి గతంలోనే మంజూరైనప్పటికీ వైసీపీ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయాయి. రైతు బజార్ల నిర్మాణాలు పునాదుల్లోనే ఉన్నాయి.ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి వీటిపై దృష్టిపెట్టారు. త్వరలో వీటిని నిర్మించనున్నారు.

అనపర్తికి ఎక్కువ ఆదాయం

జిల్లా మార్కెట్ యార్డుల్లో అనపర్తికి ఎక్కువ ఆదాయం వస్తోంది. నిడదవోలుకు తక్కువ ఆదాయం వస్తోంది. 2024-25కి అనపర్తిలో రూ.13.47 కోట్ల వసూలు లక్ష్యం కాగా ఇప్పటికే 12.5 కోట్లు వసూలు చేశారు.రాజమండ్రిలో రూ.4.21 కోట్లు లక్ష్యం కాగా 1.74 కోట్లు మాత్రమే వసూలు చేశారు. కొవ్వూరులో రూ.5.05 కోట్లు లక్ష్యం కాగా రూ.1.85 కోట్లు మాత్రమే వసూలు చేశారు.గోపాలపురంలో రూ.3.47 కోట్లు లక్ష్యం కాగా వసూళ్లు రూ.1.82 కోట్లు. నిడద వోలులో రూ.1.5 కోట్లు లక్ష్యం కాగా రూ.1.62 కోట్లు వసూలు చేశారు. రాజానగరంలో రూ.3.13 కోట్లు లక్ష్యం కాగా రూ.1.86 కోట్లు వసూలు చేశారు.మార్చి 31వ తేదీనాటికి మొత్తం వసూళ్లు పూర్తి కావలసి ఉందని జిల్లా మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్ తెలిపారు.గతేడాది 118 శాతం సెస్ వసూలు చేసినట్టు చెప్పారు.



పీజీఆర్ఎస్‌లో రీసర్వే అర్జీలు 924 పరిష్కారం

కలెక్టర్ ప్రశాంతి

కోరుకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రీసర్వే వేగవంతం చేయాలని..75 రోజుల్లో పరిష్కార దిశగా తీసుకున్న చర్యలకు చెందిన రికార్డులు అందజేయాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. కోరుకొండ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్‌తో కలిసి అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. రీ సర్వే అర్జీల పరిష్కారంలో జవాబుదారి తనం ఖచ్చితంగా పాటించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా రీ సర్వేకు చెందిన 924 అర్జీలను పరిష్కరించామని..వాటికి అనుసంధానంగా రికార్డులు అందజేయాలని సూచించారు.ప్రజల అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.తహశీల్దార్ సుస్వాగతం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లుగా ఇంతే!

- నేటికీ ప్రారంభం కాని డార్మెటరీ
- కోరుకొండలో నిరుపయోగం
- రేపటి నుంచి నరసన్న ఉత్సవాలు
- పెందుర్తి దృష్టి పెట్టాలని డిమాండ్



నిరుపయోగంగా ఉన్న డార్మెటరీ

కోరుకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఆ భవనం నిర్మించి 8 ఏళ్లవుతోంది.. నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు.. దీంతో శిథిలావస్థకు చేరుతోంది.. దేవుడి భవనం ఎవరికి పట్టింది.. ఏ ఒక్కరూ అటు వైపు చూసిన దాఖలాలే ఉండడంలేదు.. దేవుడి చెంతనే నిర్మించినా సేవకు మాత్రం దూరంగానే ఉండడం గమనార్హం. చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కొండ దిగువన స్వామి వారి పాదాల సమీపంలో 2018లో రూ.35 లక్షలు వెచ్చించి నిర్మించిన భక్తుల డార్మెటరీ హాల్ ఈ నాటికి ప్రారంభానికి నోచుకోలేదు. డార్మెటరీ హాల్ నిర్మించిన తరువాత సుమారు 6 బ్రహ్మోత్సవాలు జరిగాయి.. అయితే డార్మెటరీ హాల్ మాత్రం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. అప్పటి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ హయాంలో అన్నవరం దేవస్థానం నిధులతో డార్మెటరీ హాల్ నిర్మించారు. అయితే ఈ డార్మెటరీ ప్రారంభోత్సవంపై గత ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కానీ ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కానీ చేసిన ప్రయత్నాలు ఫలించిన దాఖలాలు లేవు. కేంద్ర పురావస్తు పరిశోధన సంస్థ ఆధీనంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంపైన కొండపైన, కొండ దిగువన కొండ చుట్టూ ఎలాంటి నిర్మాణాలు చేయాలన్నా అనుమతులు తీసుకోవాలి. కేంద్ర పురావస్తు సంస్థ అనుమతులు తీసుకోకుండా నిర్మించడం వల్లనే ఎనిమిదేళ్లయినా డార్మెటరీ హాల్ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.. ఇప్పటికే భవనానికి అమ ర్చిన డోర్లు,కిటికీలు దెబ్బతింటున్నాయి.మరో వైపు రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతోంది.కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి కల్యా ణోత్సవాలు ఆదివారం నుంచి నిర్వ హించేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికైనా కేబినెట్ హోదా కలిగిన పెందుర్తి వెంకటేష్ దృష్టి సారించి భవనం విని యోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని భక్తజనం కోరుతున్నారు.



ఆర్ట్స్ కళాశాలలో శిశు సంరక్షణ కేంద్రం

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని మాతృ అధ్యాపకులు, మాతృ విద్యార్థినుల సంరక్షణ కోసం కళాశాలలో ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేయడంతో పాటు వారికి వినోదం ఇచ్చే విధంగా ప్రాంగణం ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామచంద్ర,అధ్యాపకు లు బి.భవాని తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పది విద్యార్థులు 254 మంది

రంగంపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా 254 మంది ప్రత్యేక అవసరాల గల విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నారని జిల్లా ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ ఎన్.కన్నబాబు అన్నారు. రంగంపేట భవిత కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. 2738 మంది విద్యార్థులు 19 భవిత కేంద్రాల్లో, 539 మంది స్పెషల్ ఎడ్యుకేషన్ పాఠశాలల్లో, 405 మంది భవిత కేంద్రాల్లోనూ చదువుతున్నారన్నారు.

ప్రజారోగ్య భద్రతకు కేంద్రం పెద్దపీట

జన ఔషధి దివస్‌లో ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం రూరల్ , మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన ఔషధి కేంద్రం వద్ద శుక్రవారం జన ఔషధి దినోత్సవం నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 7న జన ఔషధి దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు.జిల్లాలో 15 జన ఔషధి కేంద్రాలు ఉండగా రాజమహేంద్రవరంలో 7 ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రాల్లో అన్ని రకాల రోగాలకు 50 నుంచి 80 శాతం తక్కువ ధరకు మందులు లభ్యమవుతాయని తెలిపారు. 2034 రకాల మందులతో పాటు ఆపరేషన్‌కి సంబంధించి 300 పరికరాలు జన ఔషధి కేంద్రాల్లో లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు,డ్రగ్ కంట్రోల్ ఏడీ నాగమణి పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు ఘన సత్కారం



మహిళా ఉద్యోగులను సత్కరిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులు

కొవ్వూరు, మార్చి7 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ టీవీ అజయ్‌బాబు సత్కరించి, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులు, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో అమెన్ సంస్థ నిర్వహించింది. డాక్టర్ తెల్లం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగాయి. దీనిలో భాగంగా వైద్యశాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ వియజశంకర్ మాట్లాడుతూ వైద్యసిబ్బంది కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యసేవలు అందించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీవీవీ ప్రసాద్, దానియేలు రాజు, సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.



నల్లజర్ల సీహెచ్‌సీ మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న దృశ్యం

'ఆధునిక సాగుపై అవగాహన అవసరం'



ధర్మవరంలో పొలాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాస్

కొవ్వూరు, మార్చి7 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సాగు పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ అన్నారు. ధర్మవరం, దొమ్మేరులో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో ఏ.గంగాధర్ ఆధ్వర్యంలో నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఏరువాక శాస్త్రవేత్తలు ఆయా గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వరి వంగడాలను పరిశీలించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నూతన వరి వంగడాలు ఎన్‌ఎల్‌ఆర్ 3238, ఎంటీయూ 1426 రకాలను ఆర్ఎన్ఆర్ 15048తో పోల్చి కొత్త వరివంగడాల పంట కాలపరిమితి, దిగుబడిని రైతులకు తెలియజేశారు. ఏఈవో ఎన్. శ్రీనివాస్, వీఏఏ జ్ఞానదాస్, రైతులు వెంకటకృష్ణ, కాకర్ల సురేష్, కుందుల రమేష్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకోండి

కొవ్వూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : గృహ వినియోగదారులు 50 శాతం రాయితీతో అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవచ్చునని విద్యుత్ శాఖ నిడదవోలు డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎన్. నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. కొవ్వూరు రూరల్ ఎలక్ట్రికల్ ఏఈ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని విద్యుత్ గృహ వినియోగదారులకు ఈ అవకాశం కల్పిస్తున్నామన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లు సభా మర్యాద పాటించాలి

● చైర్‌పర్సన్ రత్నకుమారి



మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న చైర్‌పర్సన్

కొవ్వూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తికావస్తున్నా.. సభ్యులు సభా మర్యాదను పాటించకపోవడం దురదృష్టకరమని కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గౌరవసభ్యులు సమావేశం ముగియకుండానే మధ్యలో ఇష్టానుసారంగా వెళ్లిపోవడం సరికాదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి పట్టణంలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి హాజరవుతూ మున్సిపల్ సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. 2025-26 సంవత్సరంలో పట్టణంలో ఆశీలు వసూలుకు సంబంధించి గత సంవత్సరం ఇదే పాలకవర్గం ఆమోదించిన గెజిట్‌లో ఏమేమి మార్పులు చేయాలో సభ్యులు సూచించాలన్నారు. బాపూజీ కూరగాయల మార్కెట్, మెరకవీధి రైతుబజారులలో షాపులు ఖాళీగా ఉంటున్నాయని, రహదారులపై ఆక్రమించి షాపులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆ ఖాళీగా ఉన్న షాపులను వ్యాపారులతో భర్తీ చేయాలన్నారు. రుత్తల భాస్కరరావు మాట్లాడుతూ కూరగాయలు, ఆకుకూరలకు ఆశీలు తీసివేయాలన్నారు. కంటమణి రమేష్ మాట్లాడుతూ జోమాటో, స్విగ్గి, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వ్యాపారాలకు ఆశీలు తీసివేయాలన్నారు. కండెల్లి రామారావు మాట్లాడుతూ ఇసుక లారీలకు ఆశీలు తీసివేయాలన్నారు. పిల్లలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ గోష్పదక్షేత్రానికి వచ్చే టూరిస్టు యాత్రికుల బస్సులకు ఆశీలు తీసివేయాలన్నారు. బొండాడ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల వ్యవసాయానికి సంబంధించి ధాన్యం, మట్టి, పెంట తోలే వాహనాలకు ఆశీలు వసూలు చేయరాదన్నారు. కమిషనర్ టి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కౌన్సిల్‌లో తీసుకువచ్చిన గెజిట్ గత ఏడాది ఇదే కౌన్సిల్ ఆమోదించిందని గుర్తుచేశారు. సభ్యులు సూచించిన సూచనలమేరకు మార్పులు చేసి కొత్త గెజిట్ తయారీ చేయడం జరుగుతుందన్నారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ పట్టణంలో 40 అడుగుల రోడ్డులో 12 అడుగుల సీసీ రోడ్డు ప్రతిపాదిస్తున్నారు. మిగిలిన రోడ్డు ఆక్రమణలకు గురవుతుందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 30 అడుగుల మేర సీసీ రోడ్డు వేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందజేస్తుందని, ఓవర్ టన్నేజీకి అనుమతి ఇస్తుందన్నారు. కంటమణి రమేష్ బాబు మాట్లాడుతూ గత వారం రోజులుగా పట్టణంలో ఎక్కడిచెత్త అక్కడే ఉంటుందన్నారు. దీనిపై కమిషనర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కాంపాక్టర్‌లు మరమ్మతులకు గురయ్యాయి. రెండు కాంపాక్టర్‌లకు మరమ్మతులు చేపట్టడానికి రూ. 15 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా రెండు ట్రాక్టర్లను అద్దె ప్రాతిపదికన తీసుకోవడానికి ఆలోచన చేస్తున్నామన్నారు. కండెల్లి రామారావు మాట్లాడుతూ ఔరంగాబాద్ శ్మశానవాటికలో సీసీ రెడ్డు, విద్యుత్ దీపాలు, బోరు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ పి. సాయిబాబు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, దేచెర్ల గ్రామము, సర్వే నెం.85, 85/1, 86, 63/1ఎ56, 63/1ఎ63, 1ఎ64, 1ఎ65, 1ఎ66 లోని 4.334 హెక్టార్ల ప్రాంతంలో మెస్సర్స్ శ్రీ కనకదుర్గ స్టోన్ క్రషర్స్ వారి సాధారణ భూమి, రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ లీజ్ ఏరియా కొరకు ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ** జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా :** మెస్సర్స్ శ్రీ కనకదుర్గ స్టోన్ క్రషర్స్, డి.నెం. 3-70, వీరబ్రహ్మాం వీధి, ఐ పంగిడి గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా - 534342.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం.85, 85/1, 86, 63/1ఎ56, 63/1ఎ63, 1ఎ64, 1ఎ65, 1ఎ66 దేచర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా. **విస్తీర్ణం : 4.334 హెక్టర్లు**
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీ పి. సత్యనారాయణ, ప్రొప్రైటర్ మొబైల్ నెం.: 9346823377 **చిరునామా :** శ్రీ పి. సత్యనారాయణ, ప్రొప్రైటర్ డి.నెం. 3-70, వీరబ్రహ్మాం వీధి, ఐ పంగిడి గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా - 534342.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.90.0 లక్షలు** (అక్షరాల తొంబై లక్షల రూపాయలు మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ సంవత్సరానికి 40,000 క్యూబిక్ మీటర్లు. గ్రావెల్ మరియు సాధారణ భూమి సంవత్సరానికి 15,000 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం: తేది : 11-04-2025 సమయం : మధ్యాహ్నం 12:00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత స్థలానికి దగ్గరలో దేచెర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.**
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):**
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) డిప్యూటి డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం(ఐఆర్ఒ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ.
e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) జిల్లా రెవిన్యూ అధికారి వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రెటరీ వారి కార్యాలయం, దేచర్ల గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
j) పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : 07-03-2025
సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బాలరాజు

దేవరపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 25 ఏళ్ల అభివృద్ధి వెనక్కి నెట్టిందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విమర్శించారు. దేవరపల్లిలో డిగ్రీ కాలేజీలో జనసేన ఆవిర్భావ సభ నిర్వహణపై జనసేన సన్నాహ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. గోపాలపురం జనసేన ఇన్‌చార్జి సువర్ణరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిఠాపురం మండలం చిత్రాడలో ఈ నెల 14వ తేదీన జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కే.రవి కుమార్, శ్రీనివాస్, ఎం.నరసింహమూర్తి, బాపిరాజు, గణపతి, కవల సీతారత్న సూర్యకుమారి, నలాది వేణు మాధవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'డంపింగ్ యార్డును మార్చాలి'

చాగల్లు (కొవ్వూరు), మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఇందిరమ్మ కాలనీ, మీనానగరం మధ్యలో గత 30 సంవత్సరాలుగా ఉన్న క్వారీలో గత మూడు సంవత్సరాలుగా చెత్త డంపింగ్‌గా మార్చేశారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చెత్తను తగలబెట్టడంతో చెత్తలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, మెడికల్ వేస్టు తగలబడి పొగ వ్యాపించడంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అశ్వస్థతకు గురవుతున్నారు. దీనిపై రాజమహేంద్రవరం ఎంపీకి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ మేకు శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర చెత్త డంపింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లూరి వరప్రసాద్, పవన్‌కుమార్, బి. నాగరాజు, కె. శ్రీను, ఎ. సుజాత, ఎం. శ్రీనివాస్, కాలనీవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

కొవ్వూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ పీ.విశ్వం తెలిపారు. వాడపల్లికి చెందిన దొంకిన నాగార్జున శుక్రవారం ఉదయం 7-30 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి మరలా తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వెతికారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఆమె భార్య దుర్గ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఒకవేళ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు 9440796622, 9154875583 నెంబర్లకు గానీ, పట్టణ పోలీస్‌స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పోటీలు నిర్వహిస్తున్న న్యాయవాదులు

కొవ్వూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : మహిళా చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కొవ్వూరు ఏబీఎన్, పీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. రామ్మోహన్ అన్నారు. కళాశాలలో మండల లీగల్ సెల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శుక్రవారం ఆధునిక సమాజంలో మహిళల పాత్ర, వారికి సంబంధించిన చట్టాలు, అను అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ టి. చిట్టిబాబు, వైస్ ప్రెసిడెంట్ మర్రి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ వై. ప్రకాష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వై. రమేష్, అధ్యాపకులు జి.అనూష, ఏ.రాణి, జి. గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

'అందించిన సేవలే గుర్తింపునిస్తాయి'



సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

ఉండ్రాజవరం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగి పనిచేసినప్పుడు అందించిన సేవలే గుర్తింపునిస్తాయని రిటైర్డ్ ప్రిన్సిపాల్, రచయిత వాడ్రేవు సుందరరావు పేర్కొన్నారు. పాలంగి వీఆర్వోగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన కోటిపల్లి సత్యనారాయణ పదవీవిరమణ అభినందన సభ శుక్రవారం పంచాయతీ సర్పంచ్ బొక్కాశ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎమ్‌డీ హసన్‌జానీ, వార్డు సభ్యులు, సచివాలయసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రెండు మోటారు సైకిళ్లు ఢీ ... ఇద్దరికి గాయాలు

తాళ్లపూడి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడి శివారు కాలువ వద్ద శుక్రవారం రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108లో రాజమహేంద్రవరం తరలించారు. ఒకరు చిడిపికి చెందిన షేక్‌ఫేర్ సాహెబ్ కాగా, మరొకరు బల్లిపాడుకి చెందిన పొనుకుమాటి నవీన్‌గా గుర్తించారు.

ఇంటర్ పరీక్షలకు 11 మంది గైర్హాజరు

కొవ్వూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరులో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం గణితం, బోటనీ, సివిక్స్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణ, మండలంలో 488 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 477 మంది మా త్రమే హాజరయ్యారు, 11 మంది గైర్హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 264 మందికి గాను 258 మంది హాజరుకాగా, ఆరు మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 150 మందికి గాను 145 మంది హాజరవ్వగా, ఐదు మంది గైర్హాజరయ్యారు. కుమారదేవం గురుకుల కళాశాలలో 74 మందికి 74 మంది హాజరయ్యారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
నేటి సమాజంలో ప్రతి మహిళా ఒక "చైతన్య శక్తి" గా ఎదగాలని ఆకాంక్షిస్తూ...
జి. సునీత
ఎ.పి.ఎం
రాజానగరం మండల మహిళా సమాఖ్య

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

కోసూరి చండీప్రియ
రాజమండ్రి నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు
9వ వార్డు మాజీ కార్పోరేటర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
నేటి సమాజంలో ప్రతి మహిళా ఒక "చైతన్య శక్తి" గా ఎదగాలని ఆకాంక్షిస్తూ...
మీ శ్రేయోభిలాషి

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరిజిల్లా, కొవ్వూరు మండలం, దేచెర్ల గ్రామము, సర్వే నెం.4/2 లోని 1.121 హెక్టర్ల ప్రాంతంలోని మెస్సర్స్ వరలక్ష్మి గ్రానైట్ & మెటల్స్ వారి రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ లీజ్** ఏరియా కొరకు ప్రతిపాదన గురించి **పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ** జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా :** మెస్సర్స్ వరలక్ష్మి గ్రానైట్ & మెటల్స్, డోర్ నెం.5-17, చెరుకుమిల్లి రోడ్, దుద్దుకూరు గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా-534313.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం.4/2, దేచెర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా. **విస్తీర్ణం : 1.121 హెక్టర్లు**
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీమతి కె. వరలక్ష్మి, ప్రొప్రైటర్ మొబైల్ నెం.: 9701624700 **చిరునామా :** శ్రీమతి కె. వరలక్ష్మి, ప్రొప్రైటర్, డి.నెం.5-17, చెరుకుమిల్లి రోడ్, దుద్దుకూరు గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.40.0 లక్షలు** (అక్షరాల నలభై లక్షల రూపాయలు మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** రోడ్ మెటల్ మరియు బ్లాస్ట్ రఫ్ స్టోన్/ బండరాళ్లు- సంవత్సరానికి 31,500 క్యూబిక్ మీటర్లు మరియు ముర్రం, గ్రావెల్, సాధారణ భూమి- సంవత్సరానికి 13,500 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం: తేది : 15-04-2025 సమయం : ఉదయం 10:00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత స్థలానికి దగ్గరలో దేచెర్ల గ్రామము, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.**
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):**
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) డిప్యూటి డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం(ఐఆర్ఒ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ.
e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పు గోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రెటరీ వారి కార్యాలయం, దేచెర్ల గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
j) ఎన్విరాన్‌మెంటల్ జాయింట్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : 07-03-2025
సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

మధ్యాహ్న భోజన పథక నిర్వహణపై స్టీరింగ్ కమిటీ : ఎంఈవో

తాళ్లపూడి, మార్చి7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకం నిర్వ హణపై మండల స్థాయిలో స్టీరింగ్ కమిటీని నియమిం చినట్టు ఎంఈవో సీహెచ్ బాలామణి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంఈవో-2 నెహ్రూజీ పాల్గొని మాట్లాడుతూ ఈ కమిటీకి చైర్మన్‌గా తహశీల్దార్ వ్యవహరిస్తారని ఎంపీడీవో, ఎంఈవోలు, పీహెచ్‌సీ డాక్టర్, సివిల్ సప్లయి అధికారి, పాఠశాల హెచ్‌ఎంలు ప్రజల తరపున ఎంపీపీలు సభ్యులుగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు 100 శాతం మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకునేలా చూడాలన్నారు. ఇన్‌చార్జి తహశీల్దార్ మోహనభారతి, ఎంపీడీవో టీవీవీ రమణ, ఎంఈవోలు బాలామణి, నెహ్రూజీ, పీహెచ్‌సీ డాక్టర్ హారికా గుప్త, ఎంపీపీ పోసిరాజు, హెచ్‌ఎం సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

వీరభద్రపురం, వీరవల్లిలో రీసర్వేపై గ్రామసభలు

తాళ్లపూడి, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రజలు భూముల రీసర్వేను వినియోగించుకోవాలని ఇన్‌చార్జి తహశీల్దార్ మోహన భారతి తెలిపారు. శుక్రవారం కుకునూరు సచివాలయం వద్ద వీరభద్రపురం రైతులకు రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. దీనిలో భాగంగా రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ (ఐవోఎస్) తొంటా వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ (డీఐవోఎస్) తణుకు వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ సత్యనారాయణ, ఆర్‌ఐరామకృష్ణ, వీఆర్‌వోలు లీలావతి, నాగేశ్వరరావు, సంజీవ్, ప్రకాష్, సంతోష్, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

నల్లజర్ల: రీసర్వే ద్వారా రైతులకు సమగ్ర భూ విస్తీర్ణం పెరుగుతుందని తహశీల్దార్ నాయుడు అన్నారు. శుక్రవారం అనంతపల్లి-వీరవల్లి రెవిన్యూ పరిధిలోని రీసర్వేపై రైతులకు గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్వో రామ సీత, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

నిడదవోలు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్వీఆర్కే డిగ్రీ కళాశాల సహకారంతో రాజమండ్రి జీఎస్‌ఎల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆసుపత్రి వైద్యులచే శుక్రవారం స్త్రీలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 89 మంది మహిళలు హాజరయ్యారు. లయన్స్ అధ్యక్షుడు జేష్ట వెంకటేశ్వరరావు, కార్యదర్శి బేతిన వి.రామన్, బండి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, జీఎస్‌ఎల్ వైద్యులు పాల్గొన్నారు.

వృద్ధుడి కార్నియా దానం

నిడదవోలు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): చాగల్లు మండలం ధారవరం గ్రామానికి చెందిన మద్దుకూరి నరసింహమూర్తి (92) శుక్రవారం మృతి చెందాడు. దీంతో ఆయన కార్నియాను నిడదవోలులోని లయన్స్ కంటి ఆసుపత్రికి కుటుంబ సభ్యులు దానం చేసినట్టు నిడదవోలు లయన్స్ కంటి ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. మరో ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపడంపై లయన్స్ కంటి ఆసుపత్రి ప్రతినిధులు అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.
ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.
LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, దుద్దుకూరు గ్రామము, సర్వే నెం.304/1 బి (1.75 ఎకరముల యొక్క ఓ/ఈ) మరియు సర్వే నెం.302/1 (2.84 ఎకరముల యొక్క ఓ/ఈ) హెక్టర్ల ప్రాంతంలోని మెస్సర్స్ శ్రీ బాలాజి స్టోన్ క్రషర్స్ వారి రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ లీజ్** ఏరియా కొరకు ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా :** మెస్సర్స్ శ్రీ బాలాజి స్టోన్ క్రషర్స్, డోర్ నెం. 74-4-13, ప్రకాష్ నగర్, న్యూ లేడీస్ క్లబ్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** సర్వే నెం.304/1బి (1.75 ఎకరముల యొక్క ఓ/ఈ), మరియు సర్వే నెం.302/1 (2.84 ఎకరముల యొక్క ఓ/ఈ) దుద్దుకూరు గ్రామము, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. **విస్తీర్ణం : 1.858 హెక్టర్లు**
3. **సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీమతి మంతెన వెంకట విశాలాక్షి, మేనేజింగ్ పార్ట్‌నర్ మొబైల్ నెం.: 7416121274 **చిరునామా :** శ్రీమతి ఎం. వెంకట విశాలాక్షి, మేనేజింగ్ పార్ట్‌నర్, డి.నెం.74-4-13, ప్రకాష్‌నగర్, న్యూ లేడీస్ క్లబ్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం : రూ.40.0 లక్షలు (అక్షరాల నలభై లక్షల రూపాయలు మాత్రమే)**
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** రోడ్ మెటల్ & బ్లాస్ట్ క్వారీ సంవత్సరానికి 31,500 క్యూబిక్ మీటర్లు మరియు మొర్రం/ గ్రావెల్ / ఆర్డినరీ ఎర్త్ సంవత్సరానికి 13,500 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం: తేది : 09-04-2025 సమయం : మధ్యాహ్నం 3:00 గం॥లకు ప్రదేశం: ప్రతిపాదిత స్థలానికి దగ్గరలో దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా.**
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము (లు):**
a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
d) డిప్యూటి డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం(ఐఆర్ఒ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ.
e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
f) జిల్లా రెవిన్యూ అధికారి వారి కార్యాలయం, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా.
g) తహసీల్దార్ వారి కార్యాలయం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
i) పంచాయితి సెక్రెటరీ వారి కార్యాలయం, దుద్దుకూరు గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
j) పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం. 2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుప వలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : 07-03-2025
సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.